


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 27 ఆగస్టు 2025 18 పేజీలు


# వి"నాయక"..





**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఆది దేవుడు.. విఘ్నాలను తొలగించే వినాయకుడు.. వాడవాడలా కొలువు దీరే సమయం ఆసన్నమైంది.. పేరులోనే నాయకుడు ఉండి.. విఘ్నాలు తొలగించి.. తలపెట్టిన కార్యాన్ని విజయవంతంగా పూర్తి చేసేది ఆయనే అని భక్తుల నమ్మకం.. ఈ లోకంలోనే తొలి పూజలు అందుకునే గణనాధుడి పూజించే సమయం రానే వచ్చేసింది. భక్తుల జీవితాల్లో విఘ్నాలను తొలగించేందుకు వస్తున్న ఆయనను పూజించడానికి ప్రజలంతా సిద్ధమయ్యారు. బుధవారం వినాయక చవితి సందర్భంగా ఈసారి వినాయక చవితి వేడుకలు ప్రత్యేకంగా నిలవనున్నాయి. మరికొద్ది రోజుల్లో ఎన్నికల సమరానికి సిద్ధమవుతున్న నాయకులకు కూడా ఈసారి వినాయక చవితి పెద్ద వేడుకగా మారనుండడంతో రాజకీయ నాయకుల్లో సైతం సందడి నెలకొంది. మండపాలలో విగ్రహాల ఏర్పాటుకు చందాలు ఇవ్వడం, స్వామి వారిని దర్శించుకోవడం, అన్నదానాలకు చేయూత అందించడంవంటి పనులతో హడావుడి చేస్తుంటారు. అయితే నాయకులు అహం మహా కాయుడిని దర్శించుకునే సందర్భంలో గణపతి రూపం చూపుతున్న రాజనీతి పాఠం ఒంట పట్టించుకోవాలి. ప్రజా సేవకే వచ్చామనే నాయకులు రాజకీయ రంగంలో వారు అనుసరించాల్సిన సుగుణాలను ఆయన రూపం చూసి తెలుసుకోవచ్చు.

- సకల సుగుణాల దేవక..
- విఘ్నాలు తొలగించే గణనాధుడు..
- వాడ వాడలా మొదలు కానున్న సందడి
- రాజకీయ నాయకులకు కలిసి రానున్న పండుగ
- వేడుకలకు చేయూత ఇచ్చేందుకు పోటాపోటీ

2లో

## దేశానికే ఆదర్శంగా
# తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- త్వరలో 33 కోట్ల చేనేత రుణాల మాఫీ
- ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ఒక్కో హామీ అమలు
- సిరిసిల్ల కే కన్వెన్షన్ హాల్‌లో నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల
- హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ




**సూర్య రాజన్న సిరిసిల్ల.**

దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దు తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని (మిగతా 2లో)




## ఎరువుల సరఫరా
# సక్రమంగా జరుగుతుంది

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని యూరియా ఎరువుల సరఫరా సక్రమంగా జరుగుతోంది అని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్లో కలెక్టర్ బి సత్య ప్రసాద్‌తో కలిసి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా కో-ఆపరేటివ్ (మిగతా 2లో)




## కాంగ్రెస్ గెలిస్తే రాజకీయ
# సన్యాసం తీసుకుంటా

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



- దొంగ ఓట్లు ఉన్నాయంటే జాబితా బయటపెట్టి అసెంబ్లీ రద్దు చేయండి
- 20 నెలల పాలనలో పంచాయతీలకు పైసా ఇవ్వని పార్టీ కాంగ్రెస్ మాత్రమే
- రోహింగ్యాలను కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రోత్సహించాయి
- హిందూ సమాజం, సనాతన ధర్మ పరిరక్షణ కోసం పోరాడేది బీజేపీ మాత్రమే
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

2లో




# వి "నాయక"..



సూర్య తాల్కా శ్రీరాంపూర్

**- విఘ్నేశ్వరుడి నేత్రాలు..**

ప్రతి అంశాన్ని సునిశితంగా చూడాలని నేత్రాలు సూచిస్తాయి. అలాంటి నేత్రాలే నాయకులకు అవసరం. చిన్న సమస్యను సైతం క్షుణ్ణంగా పరిశీలించగలిగే నైపుణ్యం కలిగి ఉండాలి. అప్పుడే వాటి పరిష్కారానికి మార్గం లభిస్తుంది. నాయకులకు దూర దృష్టితో రాబోయే తరాల గురించి ఆలోచించి నిర్ణయాలు తీసుకోగలిగే సామర్థ్యం తప్పనిసరి కలిగి ఉండాలి.

**- నోటి మాటతో జాగ్రత్త..**

వీలైనంతవరకు పరిమితంగా మాట్లాడాలి. నాయకులకు ప్రజలను ఆకట్టుకోవడానికి వాక్చాతుర్యం కచ్చితంగా ఉండాల్సిందే. ఎక్కడైనా అనవసరంగా నోరు జారితే విపత్కర పరిణామాలు ఎదురయ్యే పరిస్థితి ఉంటుంది. అందుకే ప్రజల మనసుల్లో నాటుకు పోయే విలువైన మాటలు పలికే నైపుణ్యం పెంపొందించుకోవాలి.

**- చేతులు..**

నాలుగు చేతులతో మానవతీత శక్తులను ప్రదర్శించే నాయకుడని స్వామివారికి పేరుంది. రాజకీయ నాయకులు కూడా పదవిలో ఉన్నప్పుడు భిన్నమైన పాత్రలు పోషించాల్సి ఉంటుంది. అందులో సత్యాన్ని అనుసరించడం, అధర్మాన్ని పారదోలడం, ప్రజలకు సౌకర్యాలు కల్పించడం, అభివృద్ధి ఫలాలు అందరికీ పంచి పెట్టడం వంటివి చేస్తే నాయకుడు ప్రజలకు చిరకాలం గుర్తుండి పోతాడు.

**- వక్రతుండం..**

తొండం సాహసం, ప్రశాంతత ఓర్పును అందిస్తాయని చెబుతారు. నాయకులకు ఉండాల్సిన ప్రధాన గుణాలు ఇవి మాత్రమే. తమ వద్దకు వచ్చే ప్రజలను కలుసుకోవడానికి సహనంగా ఉండటం ఎంతో అవసరం. ఒక్కసారి బాధల్లో ఉన్న ప్రజలు ఆవేశ పడుతుంటారు. అయినా సహనం కోల్పోకుండా ప్రశాంతంగా వారి బాధలు వినగలగాలి. వాటిని ఓపికగా పరిష్కరించే సమయ స్ఫూర్తి కలిగి ఉండాలి. ముక్కు మీద కోపం ప్రదర్శిస్తున్న నాయకులు ప్రజాదారణకు దూరమవుతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి.

**- బొజ్జ..**

బొజ్జ.. మంచి చెడులన్నింటినీ జీర్ణించుకునే శక్తికి చిహ్నము. ప్రస్తుత సమాజంలో నాయకులు తమ సంపాదనను అక్రమంగా ఆర్జిస్తున్నారనే విమర్శలున్నాయి. ఆ అపవాదును పోగొట్టుకోవాలి. ముఖ్యంగా రాజకీయ జీవితంలో ఎత్తు పల్లాలు తప్పవు. వ్యతిరేకించే వారు ఉంటారు. వారిని అనుకూలతల మాదిరిగానే స్వీకరించే శక్తి కలిగి ఉండాలి.

**- వాహనం..**

ఎలుక సంచరించే తీరును బట్టి చంచల స్వభావానికి చిహ్నంగా భావిస్తారు. అహం అత్యాశ వంటివి చెంచల స్వభావానికి ఉదాహరణలు. రాజకీయ నాయకులకు ఇవి అస్సలు ఉండకూడదు. నిగ్రహ శక్తితో అన్నింటిని ఎదురించే స్థిత ప్రజ్ఞత అవసరం.

**- చెవులు..**

చెప్పే విషయాన్ని శ్రద్ధగా వినాలని చెవులు చెబుతాయి. ముఖ్యంగా ప్రజల విన్నపాలను శ్రద్ధగా ఆలకించాలి. ముఖ్యమైనవి పరిగణనలోకి తీసుకోవాలి. ముఖ్యంగా పదవుల్లో ఉన్న నాయకుల వద్ద కొందరు వ్యక్తులు చేరి చెప్పే మాటలే నేతలకు కష్టాలు తెచ్చి పెడుతుంటాయి. అందుకే విన్న మాటలను నిర్ధారణ చేసుకోకుండా నమ్మి మోసపోకూడదు. వ్యర్థమైన మాటలు విస్మరించి మంచివి మాత్రమే స్వీకరించాలి.

**- శిరస్సు..**

స్వామివారి తల మేదస్సుకు సంకేతం. రాజకీయ నాయకులకు అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలని ఆలోచనలు ఉన్నంతగా ఉండాలని సూచిస్తుంది. ముఖ్యంగా ప్రజల సంక్షేమం కోసం ఉపయుక్తమైన పథకాల రూపకల్పనకు ప్రాంత అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలకు అవసరమైన జ్ఞానాన్ని సముపార్జించుకునే అవసరాన్ని శిరస్సు విస్తరిస్తుంది.

**- పరిపూర్ణ దేహం..**

లంబోదరుడి దేహం పరిపూర్ణతకు నిదర్శనం. నేటి రాజకీయ నాయకుడు కూడా తన ఆహార్యం జీవన విధానంలోనూ పరిపూర్ణత సాధించాలని చెబుతుంది. రాబోయే ఎన్నికల్లో పోటీ చేయబోయే నాయకులు వినాయకుడి లక్షణాలను అలవర్చుకొని ముందుకు సాగాలన్ననే వినాయకుడిని చూసి నేర్చుకోవాలన్నది జగమెరిగిన సత్యం..

# దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం

(మొదటి పేజి తరువాయి)

కే కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల రుణ మాఫీ వర్తింప చేస్తున్నామని, 33 కోట్ల చేనేత రుణాలను రాబోయే క్యాబినెట్ సమావేశంలో మాఫీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 2500 మెట్రిక్ టన్నుల నూలు 100 సొసైటీలకు సరఫరా చేయడం జరిగింది దని వెల్లడించారు. నేతన్న చేయూత, నేతన్న పొదుపు, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలను జమ చేస్తున్నామని అన్నారు. ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయం లో ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఉచిత ప్రయాణానికి 6680 కోట్ల రూపాయలు చెల్లించిందని, మహిళలకు 200 కోట్ల జిరో టికెట్లు జారీ చేశామని, మనల్ని చూసి పక్క రాష్ట్రాలు కూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్నా యని అన్నారు.సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని, పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలతో దేశంలో 2 కోట్ల 80 లక్షల ట్రిప్ టన్నుల ధాన్యం పండి స్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి తెలిపారు.వస్త్ర పరిశ్రమలో ఆధునిక సాంకేతిక తను పెంచేందుకు హ్యాండ్లూమ్ యూనివర్సిటీ (ఐ.ఐ.ఐహెచ్.టి) ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. మహిళలు గౌరవంగా స్వీకరించేలా నాణ్యమైన చీరలు తయారు చేయాలని 450 రూపాయలు ఒక్క చీర పై ఖర్చు చేస్తూ, 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు రెండు చీరలు చొప్పున పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,చేనేత పవర్ రూం కార్మికులను ఆదుకో వాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారని అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,బతుకమ్మ చీరల ఉత్పత్తి బకాయిలు దాదాపు 350 కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలోని మహిళలకు 2 నాణ్యమైన చీరలు అందించాలని నిర్ణయించి, ఆ చీరల ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు కేటాయించామని అన్నారు. చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖల ఆర్డర్లను ఇప్పిస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కింద ఉత్పత్తి చేసే ఆర్డర్లతో ఒక్కో కార్మికుడికి నెలకు 20 వేల నుంచి 25 వేల వరకు ఆదాయం వస్తుందని వివరించారు. ఆర్డర్లు సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, నేతన్న పొదుపు (త్రిఫ్ట్) పథకం క్రింద జిల్లాకు చెందిన 4963 మంది వస్త్ర పరిశ్రమ కార్మికులకు 24 కోట్ల 80 లక్షల రూపాయలను, నేతన్న బీమా ఉండి మరణించిన 12 చేనేత కార్మికుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున పరిహారం చెక్కులు పంపిణీ చేస్తున్నామని అన్నారు.చేనేత సహకార సంఘాల కు క్యాష్ క్రెడిట్ కింద రుణాలు రెన్యువల్ చేస్తున్నామని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల ఆర్డీవో వెంకట శ్వర్లు, చేనేత జౌళి శాఖ జేడీ ఎన్వీ రావు, ఏడీ రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, నేత కార్మికులు, ఆసాములు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కాంగ్రెస్ నేత మహేశ్ గౌడ్ చేసిన ఆరోపణలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఘాటుగా విరుచుకుపడ్డారు. "దొంగ ఓట్లు ఉన్నాయంటారా? వెంటనే జాబితా బయటపెట్టి, వాటిని తొలగించాలని ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాయండి. అసెంబ్లీ రద్దు చేసి ఎన్నికలకు వెళ్దాం. కాంగ్రెస్ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా" అని సవాల్ విసిరారు. మంగళవారం కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ దొంగ ఓట్లతో బీజేపీ గెలిచిందని మహేశ్ గౌడ్ అంటున్నారు. ఆయన ఒక్కసారి కూడా వార్డు మెంబర్‌గా గెలవలేదు. ఓట్ల చోరీ గురించి ఆయనకేం తెలుసు? కరీంనగర్ ప్రజలు నన్ను 2 లక్షల 25 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారు. ఇది దొంగ ఓట్ల ఫలితం కాదని అందరికీ తెలుసు" అని బండి సంజయ్ మండిపడ్డారు. "20 నెలల పాలనలో పంచాయతీలకు ఒక్క పైసా ఇవ్వని పార్టీ కాంగ్రెస్ మాత్రమే. నిధులు ఇస్తున్నది కేంద్రమే. స్థానిక ఎన్నికలు కూడా కేంద్ర నిధుల కోసం మాత్రమే నిర్వహిస్తున్నారు" అని ఆరోపించారు. ఎన్నికలు లేకున్నా హిందూ సమాజం, సనాతన ధర్మ పరిరక్షణ కోసం బీజేపీ పోరాడుతుంది. నేను కరీంనగర్‌లో హిందూ ఓట్లతోనే గెలిచాను. తెలంగాణలో కూడా హిందూ ఓటు బ్యాంకును నిర్మిస్తాం" అని స్పష్టం చేశారు."రోహింగ్యాలు 2014కు ముందే వలస వచ్చారు. అప్పుడు అధికారంలో కాంగ్రెస్. రోహింగ్యాలకు రేషన్ కార్డులు, ఓటర్ కార్డులు ఇచ్చింది కూడా కాంగ్రెస్. ముస్లింల ఓటు బ్యాంకు కోసం ఈ ఆటలన్నీ చేశారు" అని బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. "లా అండ్ ఆర్డర్ రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉంది. వారిని వెనక్కి పంపాలని చెప్పినా కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్టించుకోలేదు" అని అన్నారు. "మహేశ్ గౌడ్‌ను చూస్తే గజినీ సినిమా గుర్తుకొస్తుంది. ఏమన్నాడో తాను మరచిపోతారు. నన్ను ఒకప్పుడు బీసీ అన్న ఆయనే ఇప్పుడు దేశ్‌ముఖ్ అంటున్నారు. బీసీని ఉపరాష్ట్రపతిగా నిలబెట్టినా ఓడించడానికి ప్రయత్నించినది కాంగ్రెస్" అని బండి సంజయ్ ఎద్దేవా చేశారు.

# ఎరువుల సరఫరా సక్రమంగా జరుగుతుంది

(మొదటి పేజి తరువాయి)

అధికారి , డిఏఓ, డిసిఓ, మండల వ్యవసాయ అదికారులు, ప్యాక్స్ సీఈఓ ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 20 మండలాలు, 51 ప్యాక్స్ మొత్తం 97 అవుట్లెట్లు ద్వారా రైతులకు ఎరువులు అందజేస్తున్నాం అన్నారు. జిల్లాలో యూరియా సరఫరా నిరంతరం కొనసాగుతోంది.గత సంవత్సరంతో పోలిస్తే రైతుల సంఖ్య గణనీయంగా పెరిగింది అన్నారు.రైతుల అవసరాలను దృష్టి లో ఉంచుకొనిప్యాక్స్, ప్రైవేట్ అవుట్ లెట్ల ద్వారా సమృద్ధిగా ఎరువులు అందుబాటులో ఉంచడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి. భాస్కర్, డి సి ఓ మనోజ్ కుమార్, సంబంధిత మండల వ్యవసాయ అదికారులు ప్యాక్స్ సీఈఓ లు పాల్గొన్నారు.

# లైంగిక వేధింపులు భరించలేక, పస్తులుండి జీవం ఇడ్చిన బాలిక

**- సూసైడ్ నోట్‌లో ఆ ముగ్గురే కారణమంటూ లేఖ**

**- శారీరకంగా వాడుకొని వీడియోలు తీసారని ఆవేదన**

**- తండ్రికి చెప్పుకోలేక తల్లికి దూరంగా ఉంటూ మానసిక శోభతో మృతి**

**- బాలిక మృతి సంచలనం**

సూర్య, ఇల్లంతకుంట

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రంగంపేట గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలిక మృతి సంచలనం రేపుతుంది.గత నాలుగు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో వైద్యం చేయించుకో లేక ఇంట్లో ఉండి ఫిట్స్ రావడంతో తండ్రి సోమవారం ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అక్కడ వైద్యులు బాలిక పరిస్థితి విషమంగా ఉందని పెద్ద ఆసుపత్రికి తరలించాలని తెలపడంతో సిరిసిల్లకు తీర్చికెళ్లారు. అక్కడి తీసుకు వెళ్లడంతో మృత్యువుతో పోరాడి బాలిక మృతి చెందింది. దీంతో ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురిలో బాలికమృతదేహాన్ని భద్రపరిచారు. ఈ విషయం తెలుసుకున్న బాలిక తల్లి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. తన కూతురు మరణానికి గాలిపెల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు పిల్లి వినోద్, జాషు అదే విధంగా రంగపేట గ్రామానికి చెందిన సందవేని సతీష్ యువకుడు కారణమంటూ పోలీసులకు తెలిపారు. వీటికి సంబంధించిన బాలిక బాధపడుతూ కొన్ని రోజుల క్రితం రాసుకున్న మూడు పేజీలకు పైగా మరణ వాంగ్మూల లేఖను పోలీసులకు అందజేశారు. తన కూతురును ముగ్గురు యువకులు శారీరకంగా వాడుకొని,ఆశ్లీల వీడియోలు చిత్రీకరించి మానసికంగా శోభకు గురి చేశారని ,దీంతో వారి వేధింపులు తాలలేక ఎవరికి, చెప్పుకోలేక దీనస్థితిలో ఇంట్లో ఉండి వ్యక్తి వెక్కివెక్కి ఎడ్చుకుంటూ చివరకు అనారోగ్యం పాలై, పస్తులుండి మృతి చెందిందని వారు తెలిపారు.బాలిక మృతదేహన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ బి గీతే పరిశీలించారు. తల్లీ పిర్యాదు మేరకు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

# వేములవాడ పట్టణ, రాజన్న ఆలయ అభివృద్ధే లక్ష్యం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- రాజన్న ఆలయ అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

**సూర్య, వేములవాడ**

వేములవాడ రాజన్న ఆలయంలోని ఓపెన్ స్లాబ్‌లో రాజన్న ఆలయ అభివృద్ధి పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజా రామయ్యర్,కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఈఓ రాధాబాయి, స్తపతి వల్లి నాయగం, ఆర్కిటెక్ సూర్యనారాయణ మూర్తి, వివిధ పార్టీల నాయకులు, వేములవాడ పట్టణ వాసులు హాజంయ్యారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర దేవస్థాన అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాజన్న భక్తులకు పట్టణ ప్రముఖులకు ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఏ విధంగా దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నామో నమూనాను చూపెట్టడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో గత సంవత్సరం నవంబర్ 20న రాజన్న ఆలయ అభివృద్ధికి శంకుస్థాపన చేశామని, వేములవాడ పట్టణం దేవాలయం కలిసి అభివృద్ధి జరగాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. అందులో భాగంగా ఇప్పటికే రెండు వెడల్పు పనులు ప్రారంభమయ్యాయని, 76 కోట్లతో రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి చేపడుతాం అన్నారు. అప్పటికి టెండర్లు పూర్తయి త్వరగానే ప్రారంభం కాబోతున్నాయని, ఎవరికి ఎలాంటి అపోహలు ఆందోళనలో జరగకుండా ఆలయ నమూనాలను అందరికీ నేడు చూపెట్టడం జరిగిందన్నారు. జరగబోయే అభివృద్ధిని కూల కూశంగా ఆర్కిటెక్ట్ అందరికీ వివరించామనీ, ప్రధాన దేవాలయాన్ని వీలైనంత తొందరగా పూర్తి చేస్తామన్నారు. అన్నదాన సత్రం అభిషేక మండపం కళ్యాణ మండపం సత్యనారాయణ వ్రత మండపం ఇతర మండపాలను నిర్మాణం చేస్తాం అని, దేవాలయన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తా అన్నారు. భక్తుల నుంచి వచ్చిన సూచనలు సలహాలు తీసుకొని ముందుకు పోతాం అని, రాజన్న ఆలయాన్ని శృంగేరి పీఠాధిపతులు సలహాలు సూచనలతో అభివృద్ధి చేస్తున్నామనీ అన్నారు. రాజన్న భక్తుల ఆర్జిత సేవల కోసం భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్లు చేస్తున్నాం అని తెలిపారు. ఆలయ అభివృద్ధి నా ఒక్కడి ఎజెండా కాదు ఇది రాజన్న భక్తులై ఏజెండా అని స్పష్టం చేశారు.







# సైబర్ నేరాలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్ట్

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జల్సాలకు అలవాటు పడి సైబర్ నేరాలకు పాల్పడుతున్న చార్టెడ్ అకౌంట్ విద్యార్థిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతె వెల్లడించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో నివాసం ఉంటూ సీఏ చదువుతున్న సత్యం కుమార్(26) అనే నిందితుడు ఆరోగ్య శాఖ నుంచి మాట్లాడుతున్నామంటూ అమాయకులకు ఫోన్ చేసి మెడికల్ రీయంబర్స్మెంట్ పేరుతో సైబర్ నేరాలకు పాల్పడుతున్నాడన్నారు. నిందితునికి సహకరించిన సలీం మాలిక్ అనే మరో నిందితుని గతంలోని అరెస్టు చేసినట్లు ఎస్పీ వివరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలానికి చెందిన రాజిరెడ్డి తోపాటు వేములవాడకు చెందిన మరో వ్యక్తి ఫిర్యాదు మేరకు ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి సాంకేతికత ఆధారంగా నిందితున్ని ఢిల్లీలో అరెస్టు చేసినట్లు ఎస్పీ వివరించారు.నిందితుడు సత్యంపై తెలుగు రాష్టాల్లో ఎన్‌సిఆర్‌పి పోర్టల్‌లో 118 ఫిర్యాదులు ఉన్నాయని, సుమారు 90 లక్షల మేరా మోసాలు చేసినట్టు గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు.నిందుతులను పట్టుకోవడంలో కృషి చేసిన సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి, ముస్తాబద్ ఎస్.ఐ గణేష్,సైబర్ టీం ఆర్.ఐ, ఎస్.ఐ జునైద్, సైబర్ సిబ్బంది కిట్టు, గంగారెడ్డి,మహేష్, రాజు, ముస్తాబద్ కానిస్టేబుల్ కాశీంలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



# మాజీ ఎంపీటీసీని పరామర్శించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య బోయినపల్లి**

మండల కేంద్రం చెందిన మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు పిట్టల రమేష్ ను పరామర్శించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనహిత పాదయాత్ర కార్యక్రమం నిర్వహించగా భారీగా జనం రావడం జరిగింది దీంతో కొంత తోపులాట జరుగగా బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు పిట్టల రమేష్ కాలు విరగగా కరీంనగర్ లోని ఓ ఆస్పత్రిలో కాలుకు ఆపరేషన్ చేసుకోగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆస్పత్రికి వెళ్లి రమేష్ ను పరామర్శించారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి నాయకులు ఉన్నారు.



# మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలో ఖాళీ సీట్లకు స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**- ప్రిన్సిపాల్ రఘునాథ్**

**సూర్య బోయినపల్లి..**

తెలంగాణ మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజీ, బోయినపల్లిలో ఇంటర్మీడియట్ 6 నుండి పదవ తరగతి వరుకు గల ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ కొరకు నేరుగా స్కూల్లోనే దరఖాస్తు చేసుకొని ప్రవేశము పొందగలరని ప్రిన్సిపాల్ తెలియజేశారు. తేదీ 28-08-2025 నుండి 30-08-2025 వరకు స్పాట్ అడ్మిషన్లు జరిగును. 9వ, 10వ, ఇంటర్ తరగతులలో ప్రవేశం కోరే అమ్మాయిలకు ఉచిత హాస్టల్ వసతి కలదు. Physics wallah, Khan academy, uncademi వారి ఆధ్వర్యంలో ప్రతిరోజు ఐఐటీ, నీట్, క్లాట్, ఇతర పోటీపరీక్షలకు IFP boards, ప్రొజెక్టర్, Kyanల ద్వారా 6వ, 7వ, 8వ, 9వ, 10వ తరగతుల, ఇంటర్ విద్యార్థులకు ఉచిత ఆన్లైన్ క్లాస్సెస్ నిర్వహించబడును.

# అక్టోబర్‌లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- అగ్రహారం అంజన్న ఆలయం వద్ద పనుల పరిశీలన**

**సూర్య వేములవాడ**



అగ్రహారం అంజన్న ఆలయంలో చేపట్టిన అభివృద్ధి పనులు రానున్న అక్టోబర్ లోగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మండలం అగ్రహారంలోని హనుమాన్ ఆలయం వద్ద రూ.31 లక్షలతో ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ ఇటీవల మొదలు పెట్టగా, కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణాల విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇక్కడ పంచాయతీ రాజ్ శాఖ డీఈ విష్ణువర్ధన్, అగ్రహారం అంజన్న ఆలయ ఈఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కేటీఆర్ సొంత ఖర్చులతో... సింగసముద్రం పెద్ద కాలువ పూడికతీత పనులు

**- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు**

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని సింగ సముద్రంకు వెళ్లే పెద్ద కాలువ పూడిక తీత పనులు హిటాచితో, మాజి మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సొంత ఖర్చుతో మంగళవారం బిఆర్ఎస్ నాయకులు రైతులు ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా కాలువలో ముళ్ళ పొదలు మట్టి తుంగ పేరుకుపోయి రైతులకు పంట పొలాలకు నీరంధక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలువలో పూడికతీత వల్ల దాదాపు 2వేల ఎకరాల వరకు సాగునీరు అందుతుంది. పొన్నాలపల్లి లక్ష్మీపూర్ తో పాటు ఎల్లారెడ్డిపేట మండలం వరకు సాగునీరు పంట పొలాలకు అందుతుందని ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు వెంకట యాదవ్, మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, నాయకులు కమలాకర్ రెడ్డి, కూర సురేష్, అభిలాష్ నాగరాజ్ గౌడ్, చిట్టెంపల్లి రాజు, వేణు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తిలో వృద్ధుడు ఆత్మహత్య

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలకేంద్రానికి చెందిన పల్ల లస్మయ్య (70)అనే వృద్ధుడు మంగళవారం తెల్లవారుజామున గ్రామ శివారులోని నాయినికుంట ఓ రైతు వ్యవసాయ పొలం వద్ద గల పసులపాకలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. పొలం రైతు ఉదయం వెళ్లి చూడగా వృద్ధుడు ఉరితో వేలాడుతూ కనిపియడంతో విషయంను స్థానిక నాయకులకు రైతు సమాచారం ఇవ్వడంతో నాయకుల ద్వారా విషయం తెలుసుకొన్న ఎస్సై రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని చిన్న కొడుకు శ్రీనివాస్ గత 7సంవత్సరాల క్రితం పిడుగు పాటుతో మృతి చెందాడు. వృద్ధుని హత్మ హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# హనుమాన్ ఆలయంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

**సూర్య, వేములవాడ**



అగ్రహారం శ్రీ హనుమాన్ దేవాలయంలో తెలంగాణ ప్రభుత్వం కాలుష్య నియంత్రణ మండలి వారి సహకారంతో మట్టి గణపతి విగ్రహాలను కార్యలయం వద్ద కార్యనిర్వహనాధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది కాళేశ్వరం గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంలోను యువత రాణించాలి

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో నిరుద్యోగ యువతకు జిఎంఆర్ వరలక్ష్మి,ప్రతిమ ఫౌండేషన్ సంయుక్తంగా అందిస్తున్న ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్,టైలరింగ్,హెూం ఎయిడ్ హెల్త్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం మహారాష్ట్ర మాజీ గవర్నర్ చేన్న మనేని విద్యాసాగర్ రావు,జిఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆశయాలతో స్థాపించిన ఈ భవనంలో జిఎంఆర్ వరలక్ష్మి,ప్రతిమ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అమోఘం అని కొనియాడారు. పలు కోర్సుల్లో శిక్షణ పొందిన నిరుద్యోగ యువత, స్వయం ఉపాధి కోర్సులతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని,నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. హెూం ఎయిడ్ హెల్త్ కోర్స్ యువతులు సేవాభావాన్ని అలవర్చుకుంటూ, ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్, చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ ఇంచార్జీ ఏ.ఎం. రాజురెడ్డి, జిఎంఆర్ ఫౌండే షన్ ప్రోగ్రాం అధికారి సాయి శ్రీనివాస్, ప్రిన్సిపల్ మహేష్,ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ గీతారెడ్డి,ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి,జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్,నాగేంధర్,చిరంజీవి,కృష్ణవేణి, వనిత, ఏఎంసి చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,స్థానిక నాయకులు, యువతీ,యువకులకు పాల్గొన్నారు.

### మున్సిపల్ చిల్డ్రన్స్ పార్క్‌లో

# పిల్లలు ఆడుకునే యంత్రాలు వెంటనే సరి చేయాలి

**- వీధి కుక్కలను నివారించడానికి చర్యలు తీసుకోవాలి - ఎంఐఎం అధ్యక్షులు ఎం ఏ రఫీ**

**- మున్సిపల్ కమిషనర్ రవీందర్‌కి ఎంఐఎం పార్టీ వినతి పత్రం**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల పట్టణం లోని మోమిన్ పుర సాయిరాం నగర్లో గల మున్సిపల్ చిల్డ్రన్స్ పార్క్‌లో పిల్లలు ఆడుకునే యంత్రాలు పనికిరాకుండా ఉన్నాయని దాని వలన పిల్లలకు ఇట్టి చిల్డ్రన్స్ పార్క్ లో ఆడుకోవడానికి ఏమీ సరిగా లేక వారు నిరాశకు గురవుతున్నారని ఎంఐఎం పట్టణ అధ్యక్షులు ఎం.ఏ రఫీ దీనిని తీవ్రంగా ఖండించడం జరిగింది.మున్సిపల్ కమిషనర్ రవీందర్ కి వినతి పత్రం సమర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్కూలు అనంతరం పిల్లలు మానసిక ఒత్తిడితో రిలాక్స్ అవ్వడానికి మున్సిపల్ చిల్డ్రన్స్ పార్క్‌కి వస్తు అక్కడ వారికి నచ్చిన ఆటలు,గేమ్స్ ఆడుకొని మనశ్శాంతిని పొందుతారు.అలాంటి మున్సిపల్ చిల్డ్రన్స్ పార్క్ కోరుట్లలో యంత్రాలు పనికి రాకుండా ఉన్నందున పిల్లలు మరింత ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా చిల్డ్రన్స్ పార్క్ లో కరాబ్ అయిన యంత్రాలతో వారు ఆడుకోవడం ప్రమాదకరమని వెంటనే దానిని రిపేర్ చేయాలని లేదా కొత్త దానిని అమర్చాలని, మున్సిపల్ చిల్డ్రన్స్ పార్క్ కోరుట్ల సాయిరాం నగర్‌లో పరిశుభ్రత సానిటేషన్ పాటించాలని అలాగే కోరుట్ల పట్టణం లోని అన్ని వార్డులలో వీధి కుక్కలు చాలా ఎక్కువగా ఉన్నాయి దానివలన పట్టణ ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగుచున్నాయిని రాత్రి సమయం,చీకటి వేళల్లో ఇంట్లో నుండి బయటకు వెళ్లాలంటేనే భయమేస్తుందని ఇట్టి వీధి కుక్కలు ప్రజలపై ఏకంగా దాడికి పాల్పడుతూ ప్రజలకు భయ ప్రాంతాలకు గురిచేస్తున్నాయి. కోరుట్ల పట్టణంలో డాగ్ బైట్ కేసులు పెరుగుతున్నాయని అలాగే ఉదయం,సాయంత్రం వేళల్లో స్కూల్‌కి సంబంధించిన దాదాపు వేలాదిమంది విద్యార్థిని, విద్యార్థులు వీధి కుక్కల కాటుకు గురవుతున్నారు. విద్యార్థులు ఇంటి నుండి బయటకు వెళ్లడానికి చాలా బయపడుతున్నారుని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి సందర్భంగా ఆయన మున్సిపల్ కమిషనర్ రవీందర్‌నీ మున్సిపల్ పార్కులో యంత్రాలు సరిచేయాలని సానిటేషన్ అలాగే కోరుట్ల పట్టణంలోని అన్ని వార్డులలో వీధికుక్కలను నివారించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ రెండు విషయాలపై సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ రవీందర్ వెంటనే స్పందించి దీని గురించి చర్యలు తీసుకోవాలని సహాయ అధికారులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మొహమ్మద్ అబ్దుల్ రఫీ ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు కోరుట్ల,అబ్దుల్ వాజిద్ కార్యదర్శి,అబ్దుల్ రహీం,ఎండి నిజాముద్దీన్, ఎండి కలీం, కే.సురేష్,సహాయ కార్యదర్శులు మహమ్మద్ ముజాహిద్ ఖాన్ కోశాధికారి,అబ్దుల్ హఫీజ్ ఖురేషి యూత్ ఐకాన్ పార్టీ నాయకులు,మొహమ్మద్ సల్మాన్,మున్నా భాయ్, మహమ్మద్ నాహీద్,మహమ్మద్ అక్బర్ పాల్గొన్నారు.

## పారదర్శకంగా ప్రెస్ క్లబ్ సభ్యత్వాల నమోదు

**- టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల ప్రెస్ క్లబ్ సభ్యత్వాల నమోదు పారదర్శకంగా చేపడుతున్నామని టియూడబ్ల్యూజే ఐజేయు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల పట్టణ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్రికలు, ఛానల్లలో పని చేసే వర్కింగ్ జర్నలిస్టులకే ప్రెస్ క్లబ్‌లో సభ్యత్వం కల్పిస్తామన్నారు. ఇది ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ కావున ఇందులో ఇతర యూనియన్ ల సభ్యులకు అవకాశం లేదని తెలిపారు. ఇతర యూనియన్ల నుండి ఆసక్తి, అర్హత గల వర్కింగ్ జర్నలిస్టులు ఐజేయులో సభ్యత్వం తీసుకుంటే ఈ ప్రెస్ క్లబ్‌లో సభ్యత్వం కల్పిస్తామన్నారు. ప్రెస్ క్లబ్ సభ్యత్వాలు ఈ నెల 26 నుండి సెప్టెంబర్ 2 న సాయంత్రం 5 గంటల వరకు స్వీకరిస్తామన్నారు. సభ్యత్వ కమిటీ కన్వీనర్ కొత్తూరి మహేష్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల ప్రెస్ క్లబ్ సభ్యత్వాల నమోదులో జిల్లా కమిటీ జారీ చేసిన నియమ నిబంధనలు కచ్చితంగా అమలు చేస్తామన్నారు. సెప్టెంబర్ 2న సభ్యత్వాల నమోదు ముగిసిన తర్వాత వాటిని పరిశీలించి అనర్హులను తొలగిస్తామన్నారు. జిల్లా కమిటీ ప్రతిపాధించిన నియమ నిబంధనలు ప్రతి ఒక్కరికి వర్తిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, ఆదిల్, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్, చింత నరేష్, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సభ్యత్వ కమిటీ సభ్యులు కందుకూరి శశిధర్, ఆదిల్, సీనియర్ పాత్రికేయులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, బైరీ రాజేష్, ప్రదీప్, నారాయణ రెడ్డి, లక్ష్మా రెడ్డి, వంశీకృష్ణ, ఇక్రాముద్దీన్, తోట హన్మంతు పటేల్, మోసిక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి

**- మండపాల వద్ద ప్యాడ్ బ్యాండ్, డిజేలు నిషేధం**

**- జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గణపతి నవరాత్రులు బుధవారం నుండి ప్రారంభం అవుతున్నందున నవరాత్రు లను ప్రశాంతంగా జరుపుకోవాలని జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గణపతి మండపాల వద్ద ప్యాడ్ బ్యాండ్, డిజేలు నిషేధం అని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వాటిని సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. గణపతి నవరాత్రుల ఉత్సవాల నేపథ్యంలో రౌడీ షీటర్లు, గతంలో అల్లర్లకు పాల్పడిన వారు సుమారు 100 మందిని బైండొవర్ చేశామని తెలిపారు. 280 మంది గణేష్ మండప నిర్వాహకులు ఇప్పటివరకు ఆన్ లైన్‌లో నమోదు చేసుకున్నారని, ఇంకా సుమారు వంద వరకు ఆన్ లైన్‌లో నమోదు కావచ్చన్నారు. గణపతి మండపాల నిర్వాహకులు, భక్తులు పోలిసులకు సహకరించాలని కోరారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన డిఆర్‌డిఏ రఘువరన్


**సూర్య కోరుట్ల రూరల్**



డిఆర్డిఎ డీ రఘువరన్ ఐలాపూర్ గ్రామంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ త్వరగా టెండర్ ప్రాసెస్‌ను పూర్తి చేయాలని ఏఈ సాయి సుచరిత్ రావును ఆదేశించారు. అనంతరం ఆయన సామూహిక మరుగుదొడ్ల సిఎస్సీ, గ్రామపంచాయతీ ఆవరణలో పనులు ప్రారంభించాలని, గ్రామపంచాయతీ ఆవరణలో ఒక మొక్కను నాటారు. కల్లూరు గ్రామంలో డ్రైనేజీ చివర ఇంకుడు గుంతను పరిశీలించారు. వీరి వెంట ఎంపీడీవో రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి,ఏపిఓ మమత, ఈచి ధారసింగ్, సంబంధిత కార్యదర్శులు నవీన్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవం

**సూర్య జగిత్యాల అర్బన్**



ఎక్కడైతే స్త్రీ,పురుష సమానత్వం ఆమలవుతుందో అక్కడి నుంచే అభివృద్ధి మొదలవుతుందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. మంగళవారం సీనియర్ సిటీజేన్స్ జిల్లా కార్యాలయంలో మహిళా సమానత్వ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న 36 మంది మహి ళలను సన్మానించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 1920 నుంచి వందేళ్ళలో మహిళలు భూగర్భము నుంచి అంతరిక్షం వరకు అన్నీ మహిళలు చేసి చూపించారన్నారు. మహిళా చట్టాలపై రిటైర్డ్ జాయిం ట్ కలెక్టర్ కే.కృష్ణా రెడ్డి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, కౌన్సెలింగ్ అధికారి పి.సి. హన్మంత రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, సంయుక్త కార్యదర్శి దిండిగాలవిఠల్,జగిత్యాల,కోరుట్ల,మెట్‌పల్లి డివిజన్‌ల సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్ ప్రతినిధులు రాజేశ్వర్, పబ్బా శివా నందం, రాజ్ మోహన్,వొజ్జల బుచ్చిరెడ్డి, కమలాకర్,ప్రభాకర్ రావు,గంగారాం, డివిజన్ వివిధ మహిళా సంఘాల జిల్లా ప్రతినిధులు కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ, రాధ,బక్క శెట్టి లక్ష్మీ, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు కార్యచరణ

### - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి పట్టణంలో ప్రతిరోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు.మంగళవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పెద్దపల్లి మున్సిపాలిటీ పనితీరుపై మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో 30 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజు జిల్లా కేంద్రంలో త్రాగునీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్డు పై నల్ల నీరు వృధాగా వదిలే వారికి నీటి కనెక్షన్ తీసివేయాలని కలెక్టర్ సూచించారు. పట్టణంలో డార్క్ ఏరియా ఉండకుండా అవసరమైన కొత్త విద్యుత్ స్తంభాలు, లైట్లు ఏర్పాటు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. రోడ్డుపై ఓపెన్ ట్రాన్స్ఫార్మర్ ఉండకుండా చూడాలని, థర్డ్ వైర్ సమస్య విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకుంటూ నివారించాలని అన్నారు.ప్రతి రోజు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేయాలని, రెండు నెలల్లో పూర్తి స్థాయిలో తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా సేకరణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బహిరంగంగా రోడ్డు పై చెత్త వేసే వారికి భారీ జరిమానాలు విధించాలని కలెక్టర్ ఆదేశించారు. కాలువలలో, మెయిన్ రోడ్డు, బహిరంగ ప్రదేశాలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రతి రోజు పట్టణంలో ఫాగ్గింగ్ చేయాలని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాటు చేయాలని, వినాయక మండపాల సమీపంలో పరిశుభ్రత పాటించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ కలెక్టర్‌కి మట్టి గణపతిని అందచేశారు. అనంతరం పట్టణంలోని తెనుగువాడ



లోని మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా స్కూల్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు స్కూల్ విద్యార్థులకు మట్టి గణపతులను అందచేశారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, సంబంధిత అధికారులు, వార్డ్ ఆఫీసర్లు,మెప్మా సిబ్బంది, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## బసంత్ నగర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సిపి అంబర్ కిషోర్ జా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



బసంత్ నగర్ పోలీస్ స్టేషన్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా మంగళవారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలలో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న సీపీకి అధికారులు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం తనిఖీలలో భాగంగా సిపి పోలీస్ స్టేషన్ పరిసరాలను, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తు తం దర్యాప్తులో ఉన్న కేసులకు సంబంధించిన పలు రికార్డులను పరిశీ లించారు. స్టేషన్ సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న నేరాలపై ఆరా తీశారు. రౌడీ షీటర్లపై ప్రత్యేకంగా ఉంచాలని, సైబర్ నేరాలపై, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సిబ్బందికి సూచిం చారు. ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని స్టేషన్ అధికారికి సూచించారు. పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా ప్రతి ఒక్క ఉద్యోగి నిజాయితీ నిబద్ధత విధులు నిర్వహిం చాలని అన్నారు.ఈ తనిఖీల్లో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, బసంత్ నగర్ ఎస్.ఐ స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పేదే గురువు

### - నిత్య సేవా సమితి ఆధ్వర్యంలో పంపిణీ - గోదావరిఖని ఏసిపి మడత రమేష్

**సూర్య, సెంటినరీ కాలనీ**

విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పేదే గురువు అని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. రామగిరి మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 10వ తరగతి విద్యార్థులకు "నిత్యసేవా సమితి', బాలసంకుల ఉదయ భాస్కర్ రావు అందించిన ఆర్థిక సహకారంతో హెడ్ మాస్టర్ మల్క రాంకిషన్ ఆధ్వర్యంలో రీడింగ్ కార్నర్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ మడత రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మడత రమేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని కల్గి ఉండాలని, లక్ష్య సాధనకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ ఒక క్రమ పద్ధతిలో మంచి కోసం మాత్రమే ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభావంతమైన ఉపాధ్యాయులు ఉంటారని మరోవైపు తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై పర్యవేక్షణ కలిగి ఉండాలని సూచించా



రు.విద్యార్థులు మొబైల్ ఫోన్‌తో పాటుగా ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, షేర్ చాట్ తదితర సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లకు దూరంగా ఉండాలని అంతేకాకుండా ఏపీకే ఫైల్స్ లింక్స్ ఓటిపిల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. క్రమశిక్షణతో నేర్చుకున్న విద్య ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గర్వించదగిన వారందరూ అతి సామాన్యమైన కుటుంబం నుంచి కష్టపడి చదువుకున్న వారేనని ఏసిపి మడత రమేష్ గుర్తు చేశారు. ఇంట్లో తల్లిదండ్రులు, బడిలో ఉపాధ్యాయులు చెప్పిన వాటిని పాటించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. విద్యార్థుల అభివృద్ధి కోసం ఈ విధంగా వినూత్నంగా ఆలోచించే ఉపాధ్యాయులు ఉండడం ఈ పాఠశాల అదృష్టం అన్నారు. ఇవి అందించేందుకు ఆర్థిక సహకారం చేసిన దాతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్క రాంకిషన్ రావు మాట్లాడుతూ 'రీడింగ్ కార్నర్' ఇంట్లో ఉండటం వలన విద్యార్థికి ఏకాగ్రత పెరిగి, స్వేచ్ఛగా చదువుకోగలుగుతరన్నారు. మా పాఠశాలకు అందరూ గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులే కాబట్టి, ఇంట్లో చదువుకోవడం కోసం, ప్రత్యేక సౌకర్యం ఏర్పాటు చేసినట్లయితే పిల్లలకు శ్రద్ధ ఏర్పడుతుందన్నారు.తమ సమీప బంధువు "రిలయన్స్ ఇండస్ట్రియల్"లో పనిచేసే ఉదయ భాస్కర్ రావు అందించిన ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయనకు పాఠశాల తరపున హెడ్ మాస్టర్ మల్క రాంకిషన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు హెచ్.ఎం ప్రకటించారు. గతంలో 23 మందికి, ఈ సంవత్సరం 18 మందికి రీడింగ్ కార్నర్‌లు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, పద్మజా, గీతారాణి, సంపత్ కుమార్, మంగ, స్వరూప, పీఈటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**సూర్య- సుల్తానాబాద్**



హైదరాబాద్, కూకట్ పల్లి బార్ అసోసియేషన్ న్యాయవాది తన్నీరు శ్రీకాంత్‌పై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ న్యాయవాది శ్రీకాంత్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని. సంబంధిత వ్యక్తుల పై వెంటనే కేసు నమోదు చేసి చర్య తీసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వము వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పకడ్బందీగా రూపొందించి న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం వెంటనే రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు పబ్బతి లక్ష్మీకాంత రెడ్డి, ఆవుల లక్ష్మీరాజం, ఆలూరి శ్రీనివాసరావు, మాదూరి ఆంజనేయులు, నల్లవెల్లి రాజయ్య, పడాల శ్రీరాములుతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం అని జిల్లా వైద్య ఆరోగ్య శఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు. మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థపూర్వ గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం 1994 పరిధి జిల్లా అడ్వైజర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 32 స్కానింగ్ కేంద్రాలు పని చేస్తున్నాయని, జిల్లాలో జరిగే ప్రతి స్కానింగ్‌కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేల రూపాయల జరిమాన విధించబడు తుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్



కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందో పరిశీలిస్తామని డి.ఎం.హెచ్.ఓ అన్నారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, డ్రగ్ ఇన్స్పెక్టర్‌తో సమన్వయం చేసుకుంటూ అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్, ఎంహెచ్ఎన్ డాక్టర్ బి.వాణిశ్రీ, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, గైనకాలజిస్ట్ డాక్టర్ ఫాతిమా, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కే రాజగోపాల్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రుల సందర్భంగా మట్టి వినాయకుల పంపిణీ

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

గణపతి నవరాత్రుల సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా గత 14 సంవత్సరాలుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, సదాశయ ఫౌండేషన్ ఈ సంవత్సరం కూడా కమాన్ పూర్ లయన్స్ క్లబ్తో కలిసి మట్టి వినాయకుల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, సలహాదారులు నూక రమేష్, జాతీయ కార్యదర్శి సిహెచ్ లింగమూర్తి, రాజ మహేందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్‌పూర్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సత్యసాయి సభ్యులు బుగ్గాజి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



# సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలి

**- మహనీయుల అడుగుజాడల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుంది**

**- కోనరావుపేటలో సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ**

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలని, ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం కోనరావుపేట మండలం నిజామాబాద్ శివారులోని చౌరస్తా వద్ద మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడి గోల్కొండ కోట ను ఏలిన గొప్ప చక్రవర్తి పాపన్న గౌడ్ అని అన్నారు. ఆయన చరిత్ర భవిష్యత్ తరాలకు తెలిసేలా అందరూ సామాజికంగా రాజకీయంగా ఎదగాలనే ఆలోచనతో హైదరాబాద్ నడిబొడ్డున సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ లు భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం నిత్యం



కృషి చేసిన గొప్ప రాజు పాపన్న గౌడ్ అని కొనియాడారు. మహనీయుల అడుగుజాడల్లో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఉందని, బీసీ రిజర్వేషన్లు అమలు అయితే బీసీలకు విద్య ఉద్యోగం రాజకీయ ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మండలంలో మండల గౌడ సంఘ భవనానికి రూ.5 లక్షల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్ గౌడ్ తన వంతుగా గౌడ సంఘ భవన నిర్మాణానికి రూ. లక్ష ఇస్తానన్నారు. మండలంలో గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వం నుండి రావలసిన రాయితీలను ఇప్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో...సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,మార్కెట్ కమిటీ చైర్మన్ గచ్చకాయలు ఎల్లయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, మండల గౌడ సంఘం అధ్యక్షుడు అబ్బసాని శంకర్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి బుర్ర నారాయణ గౌడ్,రాష్ట్ర నాయకులు సంపునూరి మల్లేశం గౌడ్, లక్ష్మీపతి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకన్న గౌడ్, మాజీ ఎంపిపి ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్,జిల్లా గౌడ సంఘం నాయకులు కొండ రమేష్ గౌడ్, నర్స గౌడ్,తాళ్లపల్లి శ్రీకాంత్ గౌడ్, పర్శరాములు గౌడ్,కాసారపు శ్రీనివాస్ గౌడ్, అతికం శ్రీనివాస్ గౌడ్, నందు గౌడ్, బుర్ర రవితేజ గౌడ్,గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**- ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని గురుకులాల్లో మెరుగైన వసతి కల్పించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ డిమాండ్ చేశారు. మంగళవారం జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని విద్యార్థులకు రావలసిన ఫీజులను 8700 కోట్లను పెండింగ్ లో పెట్టింది అన్నారు. తద్వారా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విదార్థుల దగ్గరి నుండి వసూలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. జగిత్యాల జిల్లాలో వివిధ పాఠశాలల్లో అధ్యాపకులు విద్యార్థుల పట్ల లైంగిక దాడులకు పాల్పడితే వారిపైన చర్య తీసుకోకుండా డిఈవో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం చాలా బాధాకరమని అన్నారు. అనుమతులు లేకుండా ప్రవేట్ కార్పోరేట్ పాఠశాలలు నడుస్తున్నాయి. అదేవిధంగా ఇష్టానుసారంగా ప్రైవేటు పాఠశాలలకు పర్మిషన్లు ఇస్తున్నారని తెలియజేశారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్ లో వసతులు సరిగా లేని కారణంగా అద్దె భవనంలో విద్యార్థులు ఇరుకిరుకు గదుల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదని తద్వారా నాణ్యమైన భోజనం అందడం లేదని దీనికి ప్రభుత్వ వైఫల్యం మే కారణమని ఆరోపించారు. లక్ష్మీపూర్ జగిత్యాల మల్యాల పెద్దాపూర్ తదితర పరిసరాల్లో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాల్లో టీచింగ్-నాన్ టీచింగ్ సిబ్బంది లేని కారణంగా విద్యార్థులే చదువుకోవాల్సిన దౌర్భాగ్యమైన స్థితికి దిగజార్చింది దీనితోపాటు గురుకుల లో నిత్య కృత్యంగా మారిన ఫుడ్ పాయిజన్ లను అరికట్టలేక పోయింది. విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. లేనిపక్షంలో ధర్నాలు ఉద్యమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కుందారపు రాజు, జోనల్ ఇంచార్జ్ రాపాక నిఖిల్, ఎస్ ఎఫ్ డి జగిత్యాల జిల్లా కన్వీనర్ కళ్యాణ్, శ్రీనివాస్, మనోజ్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**- డిఆర్డివో రఘువరణ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇందుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ, అవగాహన కల్పించాలని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ అన్నారు. మంగళవారం జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయంలో సెర్ప్ సిబ్బందికి,గ్రామ సమాఖ్య సభ్యులకు మట్టి గణపతి ప్రతిమలను పంపిణి కార్యక్రమంలో ఆయన పాల్గొనడం జరిగింది. పూర్తిగా ప్లాస్టిక్ నివారణకు మహిళా సంఘాలవారు గ్రామాల్లో అవగాహన కల్పించాలని, స్టీల్ బ్యాంకుల ఏర్పాటు చేసేలా కృషి చెయాలనీ అన్నారు.అలాగే సంఘాలలో చేరని వారిని గుర్తించి సంఘాలలో చేర్పించాలని, బ్యాంక్ లో ఖాతాలు తీయించి ఆన్లైన్ లో నమోదు చేయాలనీ, బ్యాంక్ లింకేజి టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలనీ అన్నారు.సెర్ప్ సిబ్బందికి, గ్రామ సమాఖ్య సభ్యులకు మట్టి గణపతులను పంపిణి చేయడం జరిగింది.జిల్లా డిపిఎం విజయభారతి, ఎస్. యన్ ఆర్.యం. రామ్ నారాయణ, ఎపియం రాజయ్య, సి.సి.లు గంగారాం మరియా, రవీందర్, సాగర్, శ్రీనివాస్, రూరల్ సమాఖ్య అధ్యక్షురాలు మారు సత్తవ్వ, అర్బన్ సమాఖ్య అధ్యక్షురాలు దేశవేణి గంగభవాని, ఓబీ సభ్యులు శ్రీలత, కవిత, జమున, సిబ్బంది పద్మ, అశోక్, సురేందర్, ఆయా గ్రామాల సమాఖ్య అధ్యక్షురాళ్లు ఉన్నారు.

## నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య బోయినపల్లి**




మండల ఎస్సైగా రమాకాంత్ నూతన బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించరు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ కోరేపు నరేష్, కాంగ్రెస్ మండల నాయకులు మహమ్మద్ హుస్సేన్ ఉన్నారు.

## తెలంగాణ బచావో మూమెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కనకం వంశీ న్యాయవాది నియామకం

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ బచావో మూమెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కరీంనగర్ నగరానికి చెందిన కనకం వంశీ న్యాయవాదిని నియమిస్తూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పిడమర్తి రవి ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన పిడమర్తి రవికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. త్వరలో కరీంనగర్ జిల్లాలో గో బ్యాక్ మార్వాడి ఉద్యమ కార్యాచరణను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా కమిటీతోపాటు పలు నియోజకవర్గాల కమిటీలు త్వరలో వేస్తామని తెలిపారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు రేచపెల్లి విద్యార్థులు ఎంపిక

**సూర్య సారంగాపూర్**





రాష్ట్రస్థాయిలో నిర్వహించి వాలీబాల్ ఎస్‌జిఎఫ్ అండర్ 15 విభాగంలో ఉన్నత పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఇటీవల జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ జి ఎఫ్ అండర్ 15 విభాగంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో రెచ్చపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిఖిల్, విగ్నేష్, కార్తీక్‌లు ఉత్తమ ప్రతిభ కనబరచగా రాష్ట్రస్థాయిలో జరిగే ఎస్‌జిఎఫ్ అండర్ 15 విభాగంలో వాలీబాల్ పోటీలకు ముగ్గురు ఎంపిక ఇవ్వడం పట్ల గ్రామస్తుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు భోగా మధుసూదన్,వ్యాయామ ఉపాధ్యాయుడు మొగిలి రాము, బేర మహేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

## 3 లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు

**- అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణ 13వ వార్డుకు చెందిన గోడికే హర్ష అనారోగ్య సమస్యతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్‌లు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన వారు ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్‌తో సంప్రదించి మూడు లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించారు.అందుకు సంబంధించిన ఎల్ఓసి మంగళవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు బాధితుడి తండ్రి గోడికే రాజుకు అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు,13వ వార్డు మాజీ కౌన్సిలర్ తిరుమల, వసంత, గంగాధర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు వసతులు కల్పించాలి

**సూర్య,రాయికల్**



గణేష్ నవరాత్రి ఉత్సవాలకు వసతులను కల్పించాలని,నిమజ్జనం రోజులలో భక్తులు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని బీజేపీ పట్టణ నాయకులు మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో రోడ్ల పై ఉన్న గుంతలను పూడ్చాలని,రాత్రి వేళలో నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఫోకస్ లైట్లను ఏర్పాటు చేసి, మున్సిపల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అన్నారు.త్రాగునీటి వసతి తదితర ఏర్పాట్లను చేసి,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతను పెంచాలనీ కమిషనర్‌నీ కోరారు. రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిలు కునారపు భూమేశ్, బన్న సంజీవ్,ఉపాధ్యక్షులు తోపరపు ఆశన్న,కడార్ల శ్రీనివాస్,సింగణి సతీష్,ఎల్లగౌడ్,పట్టణ నాయకులు బోడుగం శ్రీకాంత్ రెడ్డి,సామల సతీష్,సురేందర్, గాజేంగి అశోక్,భూత్ అద్యక్షులు బీమలింగం, రవితేజ,గోపి,ప్రవీణ్,బుర్ల గోపి,శంకర్,గంగారాజం, దాసరి రవి కుమార్,దాసరి సంతోష్,మల్లేశం,సమల్ల రాజేశం,వేముల లక్ష్మికాంతం పట్టణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలింపు

**- రెండు ట్రాక్టర్స్ స్వాధీనం**

**సూర్య తిమ్మాపూర్**




రేణికుంట వాగు నుంచి అక్రమంగా ఇసుకతో కూడిన రెండు ట్రాక్టర్స్ కొత్తపల్లి గ్రామానికి తరలిస్తున్న వ్యక్తులను పట్టుకున్నారమని ఎల్ఎండి పోలీసులు తెలిపారు. తిమ్మాపూర్ మండలంకు చెందిన బోయిని తిరుపతి, బుర్ర అంజయ్య (ట్రాక్టర్ డ్రైవర్ & ఓనర్), పట్టుబడిన రెండు ట్రాక్టర్స్ ను స్వాధీనం చేసి పోలీస్ స్టేషన్‌కు తరలిం చారు. పోలీసులు, ఎవరైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడవద్దని హెచ్చరించారు.

# ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తిలో వేగం పెంచాలి

**- చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్**

**- సెప్టెంబర్ 15లోగా చీరల ఉత్పత్తి ఆర్డర్ పూర్తి చేయాలి - త్వరలో ఆర్డర్ల బిల్లులు చెల్లిస్తాం**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అందించిన చీరల ఉత్పత్తి ఆర్డర్ ను వచ్చే నెల సెప్టెంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ సూచించారు. ఎస్ హెచ్ జీ సభ్యులకు అందజేసే ఏకరూప చీరల ఉత్పత్తిపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు చెందిన బాధ్యులతో హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హాజరై, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమ బాధ్యులకు మొత్తం కేటాయించిన ఆర్డర్, వారు ఉత్పత్తి చేసిన అంశాలపై సమీక్ష చేశారు. ఉత్పత్తిలో చాలా వెనుక బడిన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం



రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు ఏకరూప చీర చీరలు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని వెల్లడించారు. ఈ చీరల ఉత్పత్తి ఆర్డర్ లో భాగంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ కేటాయించడం జరిగిందని వివరించారు. మొత్తం 4 కోట్ల 30 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ ఇచ్చామని, ఇప్పటిదాకా దాదాపు 50 శాతం పూర్తి అయిందని వెల్లడించారు. మిగతా ఆర్డర్ ను వచ్చే నెల 15వ తేదీ లోగా ఇవ్వాలని స్పష్టం చేశారు. దానికి అనుగుణంగా పరిశ్రమ బాధ్యులు పవర్ లూమ్స్, కార్మికులు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసుకొని, ఎట్టి పరిస్థితుల్లో లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఉత్పత్తిలో వెనుక బడిన వారు తమ ఆర్డర్ పూర్తి చేయని పరిస్థితుల్లో మిగతావారికి దానిని అందిస్తామని స్పష్టం చేశారు. పరిశ్రమ బాధ్యుల వద్ద ఉన్న వస్త్రాన్ని వెంటనే గోదాముకు తరలించాలని సూచించారు. దీంతో మిగతా ప్రక్రియ వేగంగా పూర్తి అవుతుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షకు అనుగుణంగా చీరలు పంపిణీ చేసే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు నిరంతరం ప్రభుత్వ ఆర్డర్లు అందించేందుకు సర్కార్ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పరిశ్రమలోని యంత్రాలను ఆధునీకరించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ పేర్కొన్నారు. దీంతో మార్కెట్ తో పోటీ పడే అవకాశం ఉంటుందని, మరిన్ని ఆర్డర్లు వస్తాయని తెలిపారు వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఆలోచన చేయాలని సూచించారు.వస్త్ర పరిశ్రమ ఆర్డర్లకు సంబంధించిన బిల్లులు త్వరలోనే అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వస్త్ర పరిశ్రమకు సంబంధించిన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, జీఎస్టీ తదితర సమస్యలను పరిశ్రమ బాధ్యులు ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు. ఆట సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ తెలిపారు.సమీక్ష సమావేశంలో చేనేత జౌళి శాఖ జేడీ, టెస్కొ సీజీఎం ఎన్ వీ రావు, ఏడీ రాఘవరావు, అధికారులు, సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల ప్రతిమలు ఉచితంగా పంపిణీ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ కోతి రాంపూర్‌లో మేము సైతం యువసేన ఫౌండేషన్, కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం ఆధ్వర్యంలో పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఉద్దేశంతో మట్టి వినాయకుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు, ఫౌండేషన్ చైర్మన్ చకిలం స్వప్న శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బీజేపీ నేతలపై చర్యలు తీసుకోవాలని సీపీకి ఫిర్యాదు

**సూర్య కరీంనగర్**



కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న జనహిత పాదయాత్ర నేపథ్యంలో ఇందిరాగాంధీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన స్వాగత ఫ్లెక్సీలను, వాటిలో టీపీసీసీ అధ్యక్షుడు & ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ చిత్రాలతో ఉన్న బ్యానర్లను బీజేపీ నేతలు కిరోసిన్ పోసి దహనం చేశారు.ఈ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు అందజేసిన కాంగ్రెస్ నాయకులు అడప సాగర్, కొత్త అజయ్, తిరుపతి, శ్రీనివాస్, గంగుల దిలీప్ తదితరులు, బాధ్యులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మట్టి వినాయకుల పంపిణీ

**సూర్య తిమ్మాపూర్**



ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే వినాయక నవరాత్రులను ప్రజలందరూ స్వచ్ఛమైన మట్టితో తయారు చేసిన వినాయకులనే పూజించి ప్రకృతిని కాపాడాలనే ఉద్దేశ్యంతో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు శ్రీ కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో KDR యువసేన తిమ్మాపూర్, మహాత్మ నగర్ సభ్యులు మట్టి విగ్రహాలను మరియు పూజ సామాన్ ను పంపిణీ చేయడం జరిగింది నవరాత్రులను ప్రజలందరు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అగణనాథుడు ప్రజలందరినీ చల్లని చూపు చూడాలని పాడి పంటలు మంచిగా ఉండాలని ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అలాగే విగ్రహాల పంపిణీ కార్యక్రమన్నీ విజయవంతం చేసిన ప్రజలకు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రావుల రమేష్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, పాశం అశోక్ రెడ్డి,మాతంగి లక్ష్మన్ జక్కని రవీందర్, కేతిరెడ్డి తిరుపతి రెడ్డి, నాయిని వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు,ముఖ్య కార్యకర్తలు,KDR యువసేన సభ్యులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## విజన్ హై స్కూల్‌లో విద్యార్థులచే మట్టి వినాయకుల తయారీ

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ లోని విజన్ హై స్కూల్‌లో మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో విద్యార్థులు అందరిచే మట్టి వినాయకులను తయారీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ పాల్గొని రకరకాల వినాయక ప్రతిమలను తయారు చేయడం, వారు తయారుచేసిన వినాయక విగ్రహాలను విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను వాడకుండా మట్టి విగ్రహాలను వాడుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని మట్టి విగ్రహాల ప్రాముఖ్యతను విద్యార్థులందరికీ వివరించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు, తల్లిదండ్రులకు ముందస్తుగా వినాయకచవితి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సందవేణి వెంకట్, ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, ఇంచార్జ్ ప్రతిభ భారతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడడం మన ధర్మం

**- కమిషనర్ సమ్మయ్య**

**సూర్య హుజురాబాద్**



సమాజ పురోగతికి మనందరి బాధ్యత ఉంటుందని, పర్యావరణంపై ప్రభావం చూపే అంశాలకు దూరంగా ఉంటూ పర్యావరణాన్ని కాపాడడం మన ధర్మం అని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉచితంగా మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన రంగురంగుల విగ్రహాలు చూపుకు బాగున్నప్పటికీ పర్యావరణానికి వాటి వల్ల నష్టం కలుగుతుందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని అన్నారు. మట్టి వినాయకులను ప్రతిష్టించడం ద్వారా పర్యావరణానికి కూడా మేలు చేసిన వారవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, పూజారి భాస్కర శర్మ, సానిటరి ఇన్స్పెక్టర్ కిరణ్, సాయి, వినయ్, రాజు, రమేష్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఘనంగా వినాయక వ్రత ఉత్సవం

**సూర్య కరీంనగర్**



స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకులు డాక్టర్ వి.వనజానరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “గణపతి పూజ ప్రతి శుభ కార్యానికి ఆరంభం. భక్తిశ్రద్ధలతో గణనాథుని ఆరాధించడం శుభఫలితాలను అందిస్తుంది. ఈ సాంప్రదాయం విద్యాసంస్థల్లో కొనసాగడం గర్వకారణం” అన్నారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గణేశుని చరిత్ర, నవరాత్రి ఉత్సవాల వైభవంపై నాటికలు ప్రదర్శించారు. పాఠశాల ప్రాంగణాన్ని ఆకర్షణీయంగా అలంకరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల పంపిణి

**సూర్య వీణవంక**



వినాయక చవితి పండుగ సందర్భంగా వీణవంక మండల కేంద్రంలో తెలంగాణ ఆదర్శ పాఠశాల, ఘన్ముకుల, హిమ్మత్ నగర్ స్కూల్లో పర్యావరణ పరిరక్షణ దృష్టిలో ఉంచుకొని పాఠశాలలో మట్టి గణపతి ప్రతిమలను విద్యార్థులు, ఉపాధ్యాయుల కలిసి విగ్రహ తయారీలో పాల్గొని 108 విగ్రహాలు తయారు చేశారు. ఈ విగ్రహాల పంపిణి కార్యక్రమం మంగళవారం నిర్వహించబడింది.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

**సూర్య కరీంనగర్**



నగరంలోని పారమిత విద్యా సంస్థలలో విద్యార్థులందరూ ఘనంగా వినాయక చవితి వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థులు మట్టి గణపతిని ఆట పాటలతో ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రతిష్టించి పూజలు చేసి మంచి విద్యాబుద్ధులు ప్రసాదించమని వేడుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణనాథుని స్మరించుకుంటూ నృత్య,గానాలు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు మట్టి గణపతి తయారీ పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. మట్టి గణపతిని పూజించండి, పర్యావరణాన్ని కాపాడండి అంటూ విద్యార్థులు నినాదాలు చేసి మట్టి గణపతి ప్రాముఖ్యతని గూర్చి అందరికీ వివరించారు.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాద్ రావు విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, కరీంనగర్ పట్టణ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, రమణ, వి.యు.యం.ప్రసాద్, హన్మంత రావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమన్వయకర్తలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com



# సైకిళ్ల పంపిణీపై దేశవ్యాప్తంగా సానుకూలత

## - విద్యపై ప్రధాని మోడీకి చిత్తశుద్ధి - త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో మోడీ కిట్స్ అందిస్తా

## - విద్యార్థులు చదువులో రాణించాలి - కేంద్ర మంత్రి బండి సంజయ్

## - వేములవాడలో 'మోడీ గిఫ్ట్' సైకిళ్ల పంపిణీ

**సూర్య, వేములవాడ**

పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగినంత కాలం ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ లో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తానని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. ఓట్ల కోసం, పేరు కోసం సైకిల్ ఇవ్వడం లేదని, విద్యార్థుల రెగ్యులర్ గా స్కూల్ కు వెళ్లి బాగా చదువుకుని భవిష్యత్తులో బాగుపడాలనే ఉద్దేశంతోనే విద్యార్థులందరికీ సైకిళ్లను ఇస్తున్నానని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు పేదరికంతో పడే ఇబ్బందులకు తనకు తెలుసునని అన్నారు. తాను కూడా పేద కుటుంబం నుండే వచ్చానని, ఆ బాధలు అనుభవించానని అన్నారు. వేముల వాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'మోదీ గిఫ్ట్' పేరుతో నిర్వహించిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి తోపాటు అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ, డీఈవోతోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, మాజీ అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గ ప్రజలు నాకు అత్యధిక మెజారిటీ ఇచ్చారని, వేములవాడ రాజరాజేశ్వ రస్వామి ఆశీస్సులతో మీకు సేవ చేసే అవకాశం దక్కిందన్నారు. రాజరాజేశ్వర స్వామి నైవేద్యంగా భావిస్తూ సైకిళ్లను పంపిణీ చేస్తున్నానని, ఎందుకంటే కరీంనగర్ ప్రజలు నన్ను ఎంపీగా గెలిపించాక బీజేపీ నాయకత్వం నాకు రాష్ట్ర అధ్యక్షుడిని చేసిందన్నారు. ప్రజా సంగ్రామ యాత్రతో 150 రోజులపాటు 1600 కిలోమీటర్లపైగా పాద యాత్ర చేశానని, యాత్రలో రైతులు, విద్యార్థులు, యువత, ఉద్యోగ స్తుల, మహిళల కష్టాలు కళ్లారా చూసిన. బీజేపీ అధికారంలోకి ఆ కష్టాలను తొలగించాలని భావించామన్నారు. పాదయాత్ర చేస్తున్న సమయంలో నిర్మల్ నియో జకవర్గంలోని ఓ ఊరికి వెళ్లి కూలీలను కలిశా నని, ఆ పక్కనే ఉన్న గుడిసెను చూశానని అన్నారు. అది కూలిపోయే గుడిసె అని, ఆ ఇంట్లో ముసలమ్మ, ఓ మానసిక వికలాంగుడైన బాలుడు ఉన్నాడని, స్కూల్ కు వెళ్లడం లేదని అతనిని పిచ్చోడిగా ముద్ర వేశార న్నారు. కానీ ఆ బాబును చూస్తే చాలా యాక్టివ్ గా కన్పిం చాడని, అతనిని పిలిచి నువ్వు స్కూల్ కు పోవాలంటే ఏం చేయాలి? నీ ఫ్రెండ్స్ ఎవరు? అని అడిగిన. అప్పుడు సార్... నా ఫ్రెండ్స్ అందరి దగ్గర సైకిళ్లున్నాయి. నేను సైకిల్ తొక్కాలని వెళితే దగ్గరకు రానీయడం లేదు. అందుకే నాకు స్కూల్ కు వెళ్లాలన్పించడం లేదు అని అంటే సైకిల్ ఇప్పిస్తే స్కూల్ కు వెళతావా? అని అడిగితే ఎగిరి గంతేసి వెళతానని చెప్పారని, నేను వెంటనే సైకిల్ షాపుకు తీసుకుని సైకిల్ ఇప్పించానని అన్నారు. అప్పటి నుండి ఆ అబ్బాయి రెగ్యులర్ గా స్కూల్ కు వెళుతున్నాడని,



నా పాదయాత్రలో వేలాది మంది పిల్లలకు చెప్పులు కూడా లేకుండా ఎండలో తిరిగిన దృశ్యాలు కన్పించాయన్నారు. కొన్ని వేల మందికి చెప్పులు కొనించానని, ఇయాళ నేను ఎంపీగా గెలిచానంటే 50 శాతం పిల్లలే కారణం అన్నారు. వాళ్లే నాకు ఓట్లేయించి గెలిపించారనీ, ప్రజాసంగ్రామ యాత్రలో చాలా మంది పిల్లలకు చెప్పులు లేకుండా ఎండలో నడిచి వెళ్లడం చూశానన్నారు. దాదాపు 10 వేల మందికి చెప్పులు కొనిఇవ్వడం జరిగిందన్నారు. పేదరికం ఎంత దారుణంగా ఉందో నాకు తెలుసు. కళ్లారా చూసిన. ఆ బాధలు అనుభవిం చిన. నేను కూడా పేద కుటుంబం నుండే వచ్చిన. నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నంత కాలం ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ లో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తా. ఓట్ల కోసం, పేరు కోసం సైకిల్ ఇవ్వడం లేదు. విద్యార్థుల రెగ్యులర్ గా స్కూల్ కు వెళ్లి బాగా చదువుకుని భవిష్యత్తులో బాగుపడాలనే ఉద్దేశంతోనే సైకిళ్లను ఇస్తున్నా. త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్ కేజీ నుండి 6వ తరగతి వరకు 'మోదీ కిట్స్' ను పంపిణీ చేస్తాం. ఒక స్కూల్ బ్యాగ్ తోపాటు వాటర్ బాటిల్, పెన్ను, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలు, రబ్బర్ ను 'మోదీ కిట్స్' పేరుతో అందిస్తా. తప్పనిసరిగా వినియోగించుకుని బాగా చదువుకుని రాణించాలని విద్యార్థులను కోరారు.



# సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలి

## - ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి - సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు ఎవరైనా సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ప్రైవేట్ ఆసుపత్రిల నిర్వాహకులకు "క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి.ఎన్.డి.టి చట్టం"పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర మార్గాలు, లిఫ్టులు ఉన్నచోట అదనపు మెట్ల మార్గాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. 10 మంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉంటే ఐసీసీ కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రైవేటు అంబులెన్సను వారి ఆసుపత్రుల్లోనే



నిలుపుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద నిలిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ శాఖకు చెల్లించాల్సిన ఆస్తి పనులను విధిగా చెల్లించాలని అన్నారు. సిజేరియన్ కాన్పులలో కరీంనగర్ ముందుండడం బాధాకరమైన విషయమని అన్నారు. అనవసరంగా సిజేరియన్లు చేయకూడదని, సాధ్యమైనంత వరకు నార్మల్ డెలివరీలకు ప్రయత్నించాలని సూచించారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు వంటివి వెలుగు చూస్తే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సాధారణ డెలివరీలలో ప్రభుత్వ ఆసుపత్రులు ముందు వరుసలో ఉన్నాయని తెలిపారు. గత ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 12 శాతం డెలివరీలు పెరిగాయని తెలిపారు. ప్రతినెలా ఆన్లైన్లో సమర్పించాల్సిన ఓపి, ఐపి తదితర నివేదికలను 5వ తేదీ లోపు సమర్పించాలని అన్నారు. అన్ని ప్రైవేట్ హాస్పత్రిలోనూ ఆరోగ్య మహిళ ఉచిత వైద్య సేవలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా లభించే మందుల వివరాలు డిస్ప్లే చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశిం చారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నరేష్, ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకులు, వైద్యులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు ఓదయ్యను పరామర్శించిన బండి సంజయ్

**సూర్య - మానకొండూర్ :**



మానకొండూరు సీనియర్ జర్నలిస్ట్ దావ ఓదయ్య తండ్రి దావ మొండయ్య (95) అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందాడు.కాగా కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఓదయ్య నివాసానికి వెళ్లి మొండయ్య మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఓదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి,బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి, నాయకులు సొల్లు అజయ్ వర్మ, కత్తి ప్రభాకర్ గౌడ్ తదితరులు ఉన్నారు..

## గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

### - జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య,రాయికల్**



గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. గిరిజన గ్రామాలలో వివిధ అభివృద్ధి పనుల కొరకు అంచనాలను తయారు చేయడానికి జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాథ్ పూర్,నాయకపు గూడెం గ్రామాలలో పలు అభివృద్ధి పనుల కొరకు ప్రత్యక్షంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ గ్రామాలను పర్యవేక్షించారు. జిల్లాలోనీ గిరిజన గ్రామాలు, తండాలలో అవసరమైన పలు అభివృద్ధి పనులు సీసీ రోడ్లు,బీటీ రోడ్లు,డ్రైనేజీలు,పాఠశాల భవనాలు, అంగన్వాడీ సెంటర్లు,గ్రామపంచాయతీ కార్యాలయాలు,కమ్యూనిటీ హాళ్లు,వాటర్ ట్యాంకులు వంటి సౌకర్యాలను గుర్తించి అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్కుమార్,డిపిఓ మదన్ మోహన్,పీఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు లక్మన్ రావు, ఎంపీడీవో చిరంజీవి, తహసిల్దార్ నాగార్జున, ఆర్.ఐ.పద్మయ్య,పంచాయతీ రాజ్ డి.ఈ మిలింద్, ఏ.ఈ.ప్రసాద్, పంచాయతీ సెక్రెటరీ మౌనిక,తాజా మాజీ సర్పంచ్ ఆత్రం విజయ బీర్షు,స్థానిక నాయకులు శంకర్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



మహాత్మ జ్యోతిబాపూలే, సావి త్రిబాయి పూలేల ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయ కమని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ ఆవరణలో మంగళవారం మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే ల విగ్రహాలను సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో కలిసి ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్ష,వెట్టిచాకిరి తొలగించాలని, సమాజంలోని అసమానతలు పోవాలని మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రి బాయి పూలేలు తమ జీవితాంతం పోరాటం చేశారన్నారు. అంటరానితనం, కుల వ్యవస్థలను రూపుమాపి ఆడ పిల్లలకు చదువే ఆయుధం అని,అనేక పాఠశాలలు నెలకొల్పి విద్యను అందించిన ఆదర్శ దంపతులని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన మూడు గంటల్లోనే ఆనాటి ప్రగతి భవన్ కు మహాత్మా జ్యోతి బాపులె పెరు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు.ప్రజా ప్రభుత్వంలో అన్నీ వర్గాలకు సమన్యాయం జరుగుతోందని,మహనీయులు చరిత్రను అందరూ తెలుసుకుని ఆచరించాలని సూచించారు. ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కాల రాము, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, గడ్డం నరసయ్య, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు గొప్ప దేవయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పర్శ హనుమాన్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,కత్తెర దేవదాస్,రాగుల రాములు, కరుణాల భద్రాచలం, వంకాయల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ గిఫ్ట్‌తో ఉబ్బితబ్బిబ్బైన విద్యార్థులు

**- భావోద్వేగంతో ఆనందభాష్పాలు రాల్చిన బూస అర్చన**

**- నేను ఎంపీగా గెలవడానికి పిల్లలే కారణం - బండి సంజయ్**

**- ఓట్లేసింది పెద్దలే అయినా... ఓటేయించింది మాత్రం పిల్లలే**

**- మానకొండూరులో టెన్త్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**సూర్య - మానకొండూర్ :**




"సంజయన్నా... మాది నిరుపేద కుటుంబం. తండ్రి తాగుడకు బానిసైండు. అమ్మ కూలీ పనిచేస్తుంది. తినడానికే ఇబ్బంది పడుతున్నాం. అట్లాంటి మాకు ఇంత పెద్ద సైకిల్ గిఫ్ట్ ఇచ్చారు. ఏమిచ్చి మీ రుణం తీర్చుకోవాలి?" అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎదుట మానకొండూరు నియోజకవర్గంలోని తాడికల్ గ్రామానికి చెందిన టెన్త్ క్లాస్ విద్యార్థిని బూస అర్చన ఆనంద భాష్పాలు రాలుస్తూ చెప్పిన మాటలివి... మంగళవారం మానకొండూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'మోదీ గిఫ్ట్' పేరుతో నిర్వహించిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా "మోదీ గిఫ్ట్" పేరుతో బండి సంజయ్ సైకిళ్లను పంపిణీ చేశారు. అర్చన ఒక్కతే కాదు టెన్త్ క్లాస్ చదువుతూ సైకిళ్లు అందుకున్న విద్యార్థుల ఆనందానికి హద్దుల్లేకుండా పోయాయి. సైకిళ్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా మానకొండూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నంత కాలం ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ లో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తానన్నారు.ఓట్ల కోసం పేరు కోసం సైకిల్ ఇవ్వడం లేదని విద్యార్థుల రెగ్యులర్ గా స్కూల్ కు వెళ్లి బాగా చదువుకుని భవిష్యత్తులో బాగుపడాలనే ఉద్దేశంతోనే సైకిళ్లను ఇస్తున్నారు. త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్ కేజీ నుండి 6వ తరగతి వరకు 'మోదీ కిట్స్' ను పంపిణీ చేస్తామని చెప్పారు. ఒక స్కూల్ బ్యాగ్ తోపాటు వాటర్ బాటిల్, పెన్ను, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలు, రబ్బర్ ను 'మోదీ కిట్స్' పేరుతో అందిస్తాన్నారు. తప్పనిసరిగా వినియోగించుకుని బాగా చదువుకుని రాణించాలని విద్యార్థులను కోరారు.నాకు ఓట్లేసింది ఓటర్లే కానీ నాకు ఓటేయించింది మాత్రం పిల్లలే-ఓటేయించిన మీ కోసం ఏదైనా చేయాలనే ఉద్దేశంతోనే సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. ప్రజా సంగ్రామ యాత్ర సందర్భంగా నిర్మల్ లోని ఓ ఊరిలో ఒక పిల్లవాడు సైకిల్ లేక స్కూల్ వెళ్లకుండా ఇంట్లోనే ఉంటే అతనిని పిచ్చివాడిగా ముద్రవేశారు. ఆ పిల్లవాడిని కదిలిస్తే సైకిల్ పై ఉన్న ఆకాంక్ష తెలిసింది. అట్లాగే పాదయాత్రలో పిల్లలు బడికి వెళ్లకుండా కాళ్లకు చెప్పుల్లేకుండా తిరుగుతూ పడ్డ బాధలను కళ్లారా చూసిన. పేద విద్యార్థుల కష్టాలులు తీర్చేందుకు శక్తివంతన లేకుండా క్రుషి చేస్తా. అందులో భాగంగానే టెన్త్ క్లాస్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. డ్రాపవుట్స్ తో స్కూళ్లలో డ్రాపవుట్స్ తగ్గిపోతోంది. త్వరలోనే 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సైతం సైకిళ్లను పంపిణీ చేయాలని యోచిస్తున్నా అని తెలిపారు.సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచనతో అది కార్యరూపం దాల్చింది" అని బండి సంజయ్ తెలిపారు.నేను పేద కుటుంబం నుండే వచ్చిన విద్యార్థుల కష్టాలు తెలుసు ప్రజాసంగ్రామ యాత్రలో చాలా మంది పిల్లలకు చెప్పులు లేకుండా ఎండలో నడిచి వెళ్లడం చూసిన. దాదాపు 10 వేల మందికి చెప్పులు కొనిచ్చిన. పేదరికం ఎంత దారుణంగా ఉందో నాకు తెలుసు. కళ్లారా చూసిన ఆ బాధలు అనుభవించిన. నేను కూడా పేద కుటుంబం నుండే వచ్చానని తెలిపారు. ఈ సైకిళ్ల పంపిణీని చేపట్టినం. ఈ సైకిళ్ల పంపిణీ కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్, చొప్పదండి, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో పూర్తయిందన్నారు.సైకిళ్ల పంపిణీపై దేశవ్యాప్తంగా సానుకూల చర్చ జరుగుతోంది. సైకిళ్లు అందుకున్న విద్యార్థులు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పారు. సమయానికి క్లాసులకు హాజరవుతున్నారు. డ్రాపవుట్స్ తగ్గుతోంది."అని పేర్కొన్నారు. విద్యారంగ అభివృద్ధికి మోదీ ప్రత్యేక క్రుషి"విద్యపట్ల మోదీ ప్రభుత్వానికి ఎంతో చిత్తశుద్ధి ఉంది. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728?కోట్లు మాత్రమే కేటాయిస్తే..ఈ ఒక్క ఏడాదే(2025 26) 1 లక్షా 28 వేల 650?కోట్ల రూపాయలు కేటాయించింది. మోదీ 11 ఏళ్ల పాలనలో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8?లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశారు. మోదీ ప్రభుత్వం వచ్చాక విద్యా రంగంలో వచ్చిన మార్పులను ఒక్కసారి గమనించండి. భేటీ బచావో భేటీ పడావో, సమగ్ర శిక్షా అభియాన్ సహా కేంద్రం విద్య కోసం అమలు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, సంజీవరెడ్డి, కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, గుర్రాల వెంకట్ రెడ్డి, మానకొండూర్ బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల సొంతింటి కల సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం!

**- ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య జూలపల్లి**



పేద ప్రజల సొంతింటి కల సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ధ్రువ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన 18 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ధ్రువపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి వెంటనే పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ పేద ప్రజల కళ్లలో వెలుగులు నింపుతున్నామన్నారు. రెండవ విడత అర్హులైన పేద ప్రజలకు మంజూరు పత్రాలు అందజేస్తామని,రాబోయే మూడు సంవత్సరాల్లోపు నిరుపేదలందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు.గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని ప్రచారం చేశారు తప్పితే పేదలకు ఒక ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు.మా ప్రభుత్వం వచ్చాక ఇందిరమ్మ ఇళ్ల పథకంతో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేసి 5 లక్షల రూపాయలతో పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్దేశానుసారం పనులు పూర్తయిన వెంటనే ప్రతి సోమవారం లబ్ధిదారులకు బిల్లులు చెల్లిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మారం, జూలపల్లి మార్కెట్ కమిటీ చైర్మనులు రూప్లానాయక్,గండు సంజీవ్, దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్,తహసిల్దార్ జక్కని స్వర్ణ, ఎంపీడీవో అడ్లూరి పద్మజ,ఏడిఏ మడికొండ శ్రీనాథ్, పంచాయతీరాజ్ డిఈ రాజమౌళి,ఎంపీఓ శేషయ్య సూరి,మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష,ఐకెపి ఎపిఎం సుధాకర్,ఏపీఓ సదానందం,హౌసింగ్ ఏఈ నవ్య, పంచాయతీ రాజ్ ఏఈ రాజశేఖర్,మాజీ ఎంపీటీసీ సభ్యులు దండె వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ నాయకులు ఈర్ల స్వామి,పెద్దిరెడ్డి శ్రీనివాస్,కొమ్మ రాజేష్,రాజిరెడ్డి, మానుమండ్ల శ్రీనివాస్,స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు, వివోఏలు,లబ్ధిదారులు,కారోబార్ పుట్ట మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## 965 ఖాళీ క్వార్టర్లు...16 మంది మాత్రమే తీసుకున్నారు

**- ఆర్జీ-2 డివిజన్ లో ఈ దుస్థితి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ పరిధిలోని 8వ కాలనీ సిఇఆర్ క్లబ్ నందు గ్రూప్-2 ఏఎల్ పి ఉద్యోగులలో ఇంతవరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు, చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ లో 965 క్వార్టర్లకు గాను 76 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సిలింగ్ కి 32 మంది హాజరైనారు. అందులో 16 మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, డిజిఎం (పర్సనల్) పి.అరవింద్ రావ్, ఏఐటియుసి బ్రాంచ్ జిగురు రవీందర్, సీనియర్ ఎస్టేట్ అధికారి జె.సునీత, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ మరియు క్వార్టర్ సెక్షన్ ఇంచార్జ్ క్లర్క్ మమతా, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి మరియు జ్యోతి తదితరులు పాల్గోన్నారు.

## ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

**- వి. ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**



భాద్రపద మాసంలో ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకునే వినాయక చతుర్థి పండుగ వేడుకలు దేవుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉండాలని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ంలోని ప్రతి ఒక్కరు సుఖ, సంతోషాలతో, పాడిపంటలతో, ఆయురారో గ్యాలతో ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నానని అన్నారు. పండుగ సందర్భంగా మండపాలు నిర్వహించే నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాన్ని జరుపుకోవాలని కోరారు.



## పి.ఆర్.పి నిరసనకు 14వ రోజు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో 14వ రోజు పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్(పి.ఆర్.పి) పై కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా-అధికారుల సంఘం(సిఏంఓఏఐ) నాయకులు, సభ్యులు నిరసనలు వెల్లడించారు. సంస్థ వ్యాప్తంగా అధికారులందరూ నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసనలు వెల్లడించారు. ఈ నిరసన కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, పెద్ది నరసింహులు, పొనుగోటి శ్రీనివాస్, రాజీవ్, రాజగోపాల్, దీటి చంద్రమౌళి, చిలుక శ్రీనివాస్, మత్సగిరి నరేందర్, చిట్టా వెంకటరమణ శర్మ, మల్లేష్, బి.నరేష్, వెంకటేశ్వర రెడ్డి, రమేష్, ఆర్జీ-2 డివిజన్ లో అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ పెద్ది నరసింహులు, జీఎం బండి వెంకటయ్య, ఎస్ఓటు జిఎం రాముడు, పర్సనల్ డీజీఎం అరవింద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, సివిల్ డీజీఎం ధనుంజయ, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, మేనేజర్ భరత్ కుమార్, ఐటీ మేనేజర్ అశ్విని, ఆర్జీ-1 డివిజన్ లో క్వాలిటీ జీఎం డి.బైద్య, అధికారులు చిలుక శ్రీనివాస్, ముప్పిడి రవీందర్ రెడ్డి, గుర్రం హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూరు గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ నాయకులు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. పర్యావరణం పరిరక్షణ లో భాగంగా మట్టి వినాయకుల ను పూజించే విధంగా ప్రతి ఒక్కరూ తన వంతు బాధ్యత గా తీసుకోవాలని పన్నూరు గ్రామ మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్ కోరారు. తన వంతు గా గ్రామానికి 100 వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిందం మహేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధం మురళి, పార్టీ నాయకులు కుంట శ్యామ్ కుమార్, పెరుమండ్ల లక్ష్మణ్, పంజాల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల నుంచే జర్నలిస్టుల పోరు యాత్ర

## - సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యం తగదు - టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

### - ఐ జె యు నుండి ఫెడరేషన్‌లోకి భారీగా చేరికలు

**సూర్య జగిత్యాల**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘ కాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా, జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జన చైతన్య యాత్ర చేస్తామని, ఈ యాత్ర జగిత్యాల నుంచే ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని రూబీ ఫంక్షన్ హాలులో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సర్వసభ్య సమావేశం, జర్నలిస్టుల జాయినింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ... రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఆ సంఘాల పట్ల జర్నలిస్టులు పూర్తి విశ్వాసం కోల్పోతున్నారని అన్నారు. గత ప్రభుత్వం గానీ,ఈ ప్రభుత్వం గానీ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కోర్టు కేసుల సాకుతో అన్యాయం చేశాయని అన్నారు. చాలా ఏళ్ళుగా చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంప్యానల్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. జగిత్యాల జిల్లాలో టీయూడబ్ల్యూజే- ఐజేయు సంఘాల నుంచి చాలా మంది జర్నలిస్టులు ఫెడరేషన్ లో చేరడం ద్వారా సంఘం మరింత బలపడిందని అన్నారు. ఫెడరేషన్ లో చేరిన ఐజేయూ నేషనల్ కౌన్సిల్ మెంబర్ మహ్మద్ ఇమ్రాన్, నాయకులు కోటగిరి దశరథం, గుండేటి రాజు తదితరులను ఆయన యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) కార్యదర్శిపులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడితాడు బాపురావు తదితరులు మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ,జర్నలిస్టులకు అండగా ఉంటుందని అన్నారు. విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు ద్యావర సంజీవ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు జైపాల్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎన్నం కిషన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మేనేని రవీందర్ రావు, ఉపాధ్యక్షులు ఉత్తం మహేష్, రాగం రమేష్, కాసం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆర్. శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి ఆముదం లింగారెడ్డి, సహాయ కార్యదర్శి కాంతారావు, కోశాధికారి మేనేని శ్రీనివాస రావు, కార్యవర్గ సభ్యులు నగేష్, కొప్పుల శ్రీధర్, ముల్కల రాజేశం, భూమి వేణు మాధవ్, సీహెచ్ రోజా, దూడ జీవన్, బి.లావణ్య, ఎండి ఆజం, దూదం శ్రీశైలం, ప్రవీణ్, మోహన్ రావు, వంగల రమేష్, గుగ్గిల సత్యనారాయణ, బాస మహేష్, శ్రావణ్,శ్రీనివాస్, భోగ సాగర్, మాణిక్యం గంగాధర్, దాదాపు వందమంది జర్నలిస్టులు పాల్గొన్నారు.





**-జిల్లా అధ్యక్షుడిగా ఇమ్రాన్**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా మహ్మద్ ఇమ్రాన్(ఆంధ్రప్రభ జిల్లా బ్యూరో) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు అధ్యక్షుడిగా ఉన్న ద్యావర సంజీవ రాజు అధ్యక్ష పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఇమ్రాన్ ను జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అదేవిధంగా ద్యావర సంజీవరాజు(సూర్య జిల్లా స్టాఫ్ రిపోర్టర్) ను రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకున్నారు. వీరితో పాటు జిల్లా ఉపాధ్యక్షుడుగా కోటగిరి దశరథం (మన తెలంగాణ మెట్పల్లి ఆర్సి ఇన్చార్జ్), సాంస్కృతిక కార్యదర్శిగా గుండేటి రాజు(సీనియర్ జర్నలిస్టు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన ఇమ్రాన్ కు మాజీ అధ్యక్షుడు సంజీవరాజు, జిల్లా కార్యదర్శి ఎం.రవీందర్ రావు, జిల్లా ఆఫీస్ బేరర్లు కార్యవర్గ సభ్యులు, ఇతర జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతుల పంపిణీ

**సూర్య రాయికల్**



రాయికల్ మండలంలోని ఇటిక్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులను పంపిణీ చేశారు.పాఠశాలలో ఏకో క్లబ్ కార్యక్రమంలో భాగంగా గత మూడు రోజులు నుండి విద్యార్థులు తయారు చేసిన మట్టి గణపతులను గ్రామంలో పంపిణీ చేస్తు ప్రజలకు అవగాహన కల్పించారు.ప్లాస్టిక్ పదార్థాలను నిరోధించాలని,మట్టి గణపతులను పూజించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కొల్హారి సంతోష్,ఉపాధ్యాయులు నర్సయ్య,నరేష్,శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి ఆలయ డైరెక్టర్ కు సన్మానం

**సూర్య- సుల్తానాబాద్**



ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి డైరెక్టర్ గా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సామల హరికృష్ణ సతీమణి సామల యమున నియమితులై పదవీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మంగళవారం సామల యమున -హరికృష్ణ దంపతులను సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, కార్యదర్శి అమిరిశెట్టి తిరుపతిలు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# పుష్కర ఘాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ బీఎస్ లత

**సూర్య ధర్మపురి**

జులై 2027 లో జరగబోయే గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ధర్మపురిలో ప్రస్తుతం ఉన్న పుష్కర ఘాట్లను అదనపు కలెక్టర్ బీఎస్ లత పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వీరి వెంట దేవస్థాన ఈఓ సంకటాల శ్రీనివాస్, రెవెన్యూ శాఖ అధికారులు మున్సిపల్ కమిషనర్, పంచాయత్ రాజ్ శాఖ, ఇతర అధికారులున్నారు.



# యూరియా కొరకు రైతులు ఆందోళన చెందవద్దు

## - జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్

**సూర్య జాలపల్లి**



యూరియా కొరకు రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఖరీఫ్ కంటే ఇప్పటికే 2960మెట్రిక్ టన్నుల యూరియా జిల్లా రైతులకు అందజేయడం జరిగిందని న్నారు.జిల్లాలో ఎరువుల కొరత లేదు కానీ కొరత ఉందని ప్రచారం జరుగుతుండడంతో ఆందోళన చెందిన రైతులు ఈరోజు అవసరాలకు సరిపడా ఎరువులు తీసుకెళ్లకుండా భవిష్యత్ అవసరాలకు కూడా కలిపితీసుకెళ్లి నిల్వ చేసుకుంటున్నారు.దీని వల్లనే కొరత కనిపిస్తోంది. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు నేటి నుండి ప్రతి సన్న కారు,చిన్న కారు రైతులకు మాత్రమే మొదటి ప్రాధాన్యతగా ఏఈఓల ద్వారా గుర్తించి ఒకటి లేదా రెండు యూరియా బస్తాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని రామగుండం ఎరువుల కర్మాగారం సెప్టెంబర్ 3 నుండి ప్రారంభమవుతుందని అనంతరం జిల్లాలో యూరియా విరివిగా లభిస్తుందని సూచించారు.రైతులు అధికంగా రసాయన ఎరువులు వాడడం వలన భూసారం దెబ్బతిని పంటలు దిగుబడి తగ్గిపోతుందని ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగంపై రైతులు దృష్టి సారించి యూరియా, డిఏపిలకు బదులుగా నానో యూరియా,నానో డిఏపిలను వాడాలని 500 మి.లీ ఒక బస్తా ఎరువులతో సమానంగా పనిచేస్తుందని, అపోహలు విడనాడి వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించి అధిక దిగుబడులు పొందాలని సూచించారు.ఆయన వెంట ఏడిఏ శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష ఉన్నారు.

# మద్దతుదారుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మండపంలో,సారంగాపూర్ మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ లో బీర్ పూర్, సారంగాపూర్ మండల మద్దతుదారుల ముఖ్య సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం పాల్గొన్నారు ఈ సందర్భంగా కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికల పై దిశా నిర్దేశంచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పని చేసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు.స్థానిక సంస్థలలో పార్టీని గెలిపించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. అధికార పార్టీకి మద్దతుగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యం.రోల్లవాగు పూర్తి కోసం తన వంతుగా కృషి చేస్తున్నానని, రాష్ట్రంలోనే ఉన్నత అధికారిణి ని కోరగానే పరిశీలించారు.కేంద్ర మంత్రులను సైతం కలవడం జరిగింది. తుంగురు గ్రామంలో కస్తూర్బా పాఠశాల ఏర్పాటు చేసుకున్నాం.తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా జగిత్యాల నియోజకవర్గానికి 14 పల్లె దవాఖాన లు మంజూరు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి రాజన్న, రాజగోపాల్ రావు, అక్కినపెల్లి సంపత్,గోనే రమణ రావు,చంద్ర శేఖర్ రావు,ముక్క వెంకటేష్ యాదవ్,మహేందర్ రావు, ఓగుల అజయ్,మండల మాజి ప్రజాప్రతినిధులు, ప్యాక్స్ డైరెక్టర్లు,వార్డు సభ్యులు,సోషల్ మీడియా వారియర్స్,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# బయో-మెడికల్ వ్యర్థాల నిర్వహణ ను పకడ్బందీగా చేపట్టండి

## - లేకుంటే హెచ్ఐవి, హెపటైటిస్ బి, సి, టెటనస్ వంటి ఇన్ఫెక్షన్‌లు వ్యాప్తి చెందుతాయి
## - బయో-మెడికల్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేస్తే చట్ట పరిధిలో చర్యలు
## - జిల్లా వైద్యాధికారి అన్నా ప్రసన్న కుమారి

**సూర్య-గోదావరిఖని:**



ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు, ఆసుపత్రులు, ల్యాబ్ ల నుండి వెలువడే వ్యాధి నిర్ధారణ, చికిత్స, పరీక్షల సమయంలో ఏర్పడే ప్రమాదకరమైన వ్యర్థాలను సరిగ్గా విభజించడం, శుభ్రపరచడం, రవాణా చేయడం, సురక్షితంగా పారవేసే ప్రక్రియ కు సంబంధించిన బయో-మెడికల్ వ్యర్థాల నిర్వహణను నిర్వాహకులు పకడ్బందీగా చేపట్టాలని పెద్దపెల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి సూచించారు. ఈ మేరకు మంగళవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్స్, డెంటల్ క్లినిక్స్, ల్యాబ్ లు, డయాగ్నోస్టిక్, ఇమేజింగ్ సెంటర్ ల నిర్వాహకులకు బయో-మెడికల్ వ్యర్థాల నిర్వహణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి అన్నా ప్రసన్న కుమారి మాట్లాడుతూ ఆసుపత్రుల్లో బయో జీవ వ్యర్థాల నిర్వహణ క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్-2010, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ -2016 ప్రకారం బయో-మెడికల్ వ్యర్థాల నిర్వహణ ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలదే స్పష్టం చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతి పొందిన వెంకటరమణ ఇన్సినరేటర్ ఏజెన్సీ ద్వారా బయో-మెడికల్ వ్యర్థాలు డిస్పోజ్ అయ్యేలా చూడాలని ఆదేశించారు. రెడ్, బ్లూ, ఎల్లో రంగుల్లో ఉండే బిన్ లను వాడాలని, వీటితో పాటు పంక్చర్ ప్రూఫ్ కంటైనర్లను కూడా నిడిల్స్, పగిలిన ఇంజక్షన్ గాజు ముక్కలు వేయుటకు వాడాలి అని అన్నారు. ఏజెన్సి, ఆసుపత్రుల యజమాన్యంల ఫీడ్ బ్యాక్ తీసుకొని గ్యాప్ లను గుర్తించి ఏజెన్సికి, యజమాన్యానికి సూచనలు చేశారు. ఏజెన్సీ తో టై అప్ రిజిస్ట్రేషన్ గడువు మూడు నెలల ముందే ఫీజు చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలని చెప్పారు. ఏయే రోజులలో ఈ వ్యర్థాలను ఏజెన్సీ వారు స్వీకరించడం జరుగుతుందో వాటి వివరాలు నమోదు చేయుటకు ఆసుపత్రి యాజమాన్యం లాగ్ బుక్ నిర్వ హించాలి అని చెప్పారు. ఆసుపత్రి సిబ్బంది మారినప్పుడు వారి వివరాలు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయానికి తెలియజేయాలని, కొత్తగా వచ్చిన సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి అని అన్నారు. ఏజెన్సి వాహనాలను ట్రాక్ చేయుటకు ట్రాకింగ్ వివరాలు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారికి ఇవ్వాలని, డాక్టర్లు వారి సిబ్బందికి శిక్షణ కచ్చితంగా ఇచ్చి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో రక్తంతో కలుషితమైన వస్తువులు, డ్రెస్సింగ్‌లు, ప్లాస్టర్ కాస్ట్‌లు, కాటన్ శుభ్రముపరచు వంటి శరీర ద్రవాలు, అవశేషాలు, విస్మరించబడిన రక్తం, రక్త భాగాలను కలిగి ఉన్న సంచులను మున్సిపాలిటీ చెత్త సేకరణ చేసేవారికి ఇవ్వకూడదని నొక్కి చెప్పారు. బయో-మెడికల్ వ్యర్థాల నిర్వహణలో విభజన అత్యంత కీలకమైనదని సమర్థవంతమైన విభజన మాత్రమే సమర్థవంతమైన బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణను నిర్ధారించగలుగుతుందనే వాస్తవ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని సూచించారు. బయో-మెడికల్ వ్యర్థాల నిర్వహణ సరిగ్గా చేపట్టకపోతే హెచ్ఐవి, హెపటైటిస్ బి, సి, టెటనస్ వంటి ఇన్ఫెక్షన్లు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని, బహిరంగ ప్రదేశాల్లో లేక మున్సిపాలిటీ చెత్త సేకరణ చేసేవారికి వారికి బయో-మెడికల్ వ్యర్థాలు ఇచ్చినట్లు తెలిస్తే అట్టి వారిపై చట్ట పరిధిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైద్యాధికారి అన్నా ప్రసన్న కుమారి హెచ్చరించారు. అనంతరం వెంకటరమణ ఇన్సినరేటర్ ఏజెన్సీ నుండి పాల్గొన్న సతీష్ బయో మెడికల్ వ్యర్థాలను ఎలా వేరు చేయాలో వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రవేటు ఆసుపత్రులు, క్లినిక్ లు, ల్యాబ్ లు, డెంటల్ క్లినిక్ లు, స్కానింగ్ కేంద్రాల డాక్టర్లు, నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దాం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా పరిరక్షించడం కోసం మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గాయత్రి విద్యా నికేతన్‌లో మట్టి విగ్రహాల తయారీ, పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ మట్టి విగ్రహాల ఆవశ్యకత, విగ్రహ ప్రతిమలను తయారు చేసే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. మట్టి విగ్రహాలు నిమజ్జనం చేసినప్పుడు నీటిలో త్వరగా కలిసిపోయి జీవరాశులకు హాని తలెత్తకుండా ఉంటుందని తెలిపారు. అనంతరం విద్యాసంస్థల కరస్పాండెంట్ అల్లంకి రజిని శ్రీనివాస్ వినాయక చవితి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. వినాయక పర్వదినాన్ని పర్యావరణాన్ని కాపాడుతూ సాంప్రదాయాలకు కట్టుబడి జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ

**సూర్య- సుల్తానాబాద్**



పర్యావరణాన్ని పర్యవేక్షించేలా, నీటి కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో గత 17 ఏళ్లుగా మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నాడు యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తుమ్మ రాజ్ కుమార్. ఈ సందర్భంగా వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మంగళ వారం పట్టణంలోని గాంధీనగర్ లో పురోహితులు చిలుమోజు వీరనారాయణ చార్యులు మంత్రోచ్చారణల మధ్య భక్తులకు 1500 గణపతి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ప్రతి ఏటా భక్తులకు ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న తుమ్మ రాజ్ కుమార్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ బాధ్యులు చిలగాని విశ్వనాథ్, తుమ్మ నిశాంత్, జూపాక కుమార స్వామి, ఆషాఢపు క్రాంతి కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**




లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ ను సన్మానించడం జరిగింది. అనంతరం క్లబ్ బాధ్యులు మాట్లాడుతూ మహిళ అంటే కేవలం ఒక గృహిణి కాదు %-% ఒక తల్లి, ఒక సోదరి, ఒక ఉపాధ్యాయురాలు, డాక్టర్,ఒక నాయకురాలుగా ,వివిధ హోదాలలో సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అపారమైనదన్నారు. ప్రతి ఒక్కరు మహిళలకు గౌరవం ఇవ్వాలని, సమాన అవకాశాలు కల్పించాలని, కుటుంబంలోనైనా, కార్యాలయంలోనైనా మహిళలకు సమానత్వం అనేది ఒక హక్కు, ఒక బాధ్యతగా భావించినప్పుడే సమాజం ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ మేకల మారుతి, ఎల్ సిఎఫ్ కో-ఆర్డినేటర్ మెల్కురి శ్రీనివాస్, క్లబ్ డైరెక్టర్ లు గంట వెంకటరమణారెడ్డి, కాటం సత్యం, క్లబ్ సభ్యులు అసం తిరుపతి, రాజయ్య, దొంతుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులుగా గద్దల శంకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



హన్మకొండ లోని రోస్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు కోయిల మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సాధన సమితి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులుగా గద్దల శంకర్ ను నియమించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా దళిత బంధు ఇన్చార్జిలుగా ఊట్ల శ్రీనివాస్, గద్దల శంకర్ ని నియమించారు.

## బాధితులకు మాజీ మంత్రి పరామర్శ


**సూర్య, బీర్పూర్**



బీర్పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ముక్క శంకర్ కి గుండెకు చిన్న చికిత్స జరగగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మంగళవారం వారి నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు తిరుపతి కి కాలుకు చిన్న చికిత్స జరగగా వారి నివాసంలో కలిసి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు

## ఉచిత విద్యుత్‌కి దరఖాస్తు చేసుకోండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



వినాయక మండపాలకు ప్రభుత్వం ఇచ్చే ఉచిత విద్యుత్ కి నిర్వాహకులు దరఖాస్తు చేసుకోవాలని రామగిరి మండల విద్యుత్ ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి తెలిపారు. నిర్వాహకులు ఫారాన్ని నింపి స్థానిక లైన్ మెన్ కి అందజేయాలని కోరారు. విద్యుత్ సిబ్బంది ఆ ప్రాంతానికి వచ్చి విగ్రహం వద్ద ఆన్ లైన్ లొకేషన్, ఫోటో క్యాప్చర్ చేస్తారని తెలిపారు. విద్యుత్ సక్రమంగా వాడుకోవాలని కోరారు. నాణ్యమైన విద్యుత్ పరికరాలను వాడాలని సూచించారు.



## పర్యావరణహిత మట్టి వినాయకులను పూజించండి

### - ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

పర్యావరణహిత మట్టి వినాయకులను పూజించాలని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. వినాయక నవరాత్రులను పురస్కరించుకొని ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయం నందు సింగరేణి యాజమాన్యం, తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి సౌజన్యంతో ఉద్యోగులకు పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై కార్యాలయ సిబ్బందికి ఉచిత మట్టి గణపతులను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేస్తుందని, ఇందులో భాగంగా పర్యావరణహిత మట్టి వినాయకులను ఉచితంగా అందించి ప్రోత్సహిస్తుందని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలు కాకుండా మట్టి గణపతి విగ్రహాలను వాడి పూజించాలని వారు అన్నారు. డిజిఎం (పర్సనల్) పి.అరవింద్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జీఎం ఎం.రాముడు, వకీల్ పల్లి ఏజెంట్ ఏ.నెహ్రూ, సివిల్ డీజీఎం ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపా ధ్యాయ, డిజిఎం వర్క్ షాప్ రాంరెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఎస్ఇ పర్చేజ్ పందరి నాథ్, పర్యావరణ అధికారి వేణు కుమార్, డివైఎస్ఇ వినయ్ సాగర్, డివైపి ఎంలు వేణు గోపాల్, వంశీధర్, సీనియర్ పర్సనల్ అధికారి సాధన్, ఐటీ మేనేజ్మెంట్ ట్రైనీ అశ్వనీ, జీఎం ఆఫీస్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి విగ్రహాలను పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. సీసం, క్రోమియం, పాదరసం వంటి మూలకాలు భూమిలో చేరడం వల్ల మానవుడు తీసుకొనే ఆహారం తో మనిషిలోకి విష రసాయనాలు చేరుతున్నాయన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసే విగ్రహాలు నీటిలో కరగడానికి సంవత్సరాలు పడుతుందని అన్నారు. మట్టి తో తయారు చేసే విగ్రహాలు నీటిలో త్వరగా కరుగుతాయన్నారు. మట్టి గణపతులను వినియోగించే విధంగా ప్రజలు, ఆర్పీలు అవగాహన కల్పించాల న్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సీనియర్ అసిస్టెంట్ లు భాస్కర్, వాణి, ఈ ఈ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు, ఆర్పి లతో పరిశుధ్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# ఉచితంగా మట్టి వినాయకుల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్టూడెంట్ ఫర్ డెవలప్ మెంట్ (ఎస్ఎఫ్డి) ఆధ్వర్యంలో మంగళవారం వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మట్టి వినాయకులను తయారు చేసి ఉచితంగా పంపిణీ జరిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్డి స్టేట్ కో కన్వీనర్ సందీప్ మాట్లాడుతూ పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వాడకూడదని, మట్టి విగ్రహాలు మాత్రమే వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్డి కో కన్వీనర్ రావణవేణి రోహిత్, నేతాజీ, కార్యదర్శి కొయ్యాల అంజి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుదు



గోస్కుల అజయ్, సంయుక్త కార్యదర్శిలు కిరణ్, అఖి, వినయ్, ఉపాధ్యక్షులు బన్ని, రంజిత్, దేవేందర్, శ్రీకాంత్, చిన్న, శివ తదితరులు పాల్గొన్నారు.

**- గ్రీన్ ఛాలెంజ్‌లో భాగంగా మట్టి విగ్రహాల పంపిణీ**

రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఛాలెంజ్‌లో భాగంగా మంగళవారం హుజురాబాద్ పట్టణంలో సీడ్ గణపతిలను హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక, నాయకులు గందె శ్రీనివాస్‌లు ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సాంప్రదాయం ప్రకారం గణేశుని పూజించడం ధర్మమని, పర్యావరణానికి దెబ్బ తగలకుండా మట్టి గణపతిలను ప్రతిష్టించి పూజించడం ప్రయోజనకరమని అన్నారు. గ్రీన్ ఛాలెంజ్‌లో భాగంగా అందరూ సీడ్ గణపతిలనే ప్రతిష్టించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కల్లెపు మోహన్ రావు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడు పర్యావరణ హితం

## - జోగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాల తయారీ

**సూర్య, చందుర్తి**

చందుర్తి మండలం జోగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్థానిక చెరువు నుండి మట్టిని సేకరించి, ఉపాధ్యాయుడు మేడికాల అంజయ్య పర్యవేక్షణలో ఆనందోత్సాహాల మధ్య మట్టి విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు అంజయ్య విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తు,మట్టి విగ్రహాలు పర్యావరణం, సంప్రదాయం, ఆరోగ్యం, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణానికి ప్రతీక వంటిదని, ప్రకృతి మానవ సమాజానికి ఎంతో ఇచ్చిందని,ప్రకృతి పట్ల మనం కృతజ్ఞత భావం కలిగి ఉండాలని, సహజ వనరులతోనే దేవతా విగ్రహాలు తయారు చేసి



పూజించాలన్నారు. కృత్రిమ రంగులు, రసాయనాలతో కూడిన విగ్రహాలు పర్యావరణానికి, జీవకోటి ఆరోగ్యానికి హాని కలుగజేస్తాయని, హానికర రసాయనాల వలన చర్మ వ్యాధులు, ప్రాణాంతక క్యాన్సర్ వంటి రోగాల బారిన పడే అవకాశం ఉందని, శుభ్రమైన నదులు, చెరువులు, కుంటలు భవిష్యత్ తరాలకి జీవనాధారం, వాటిని రక్షించుకోనే భాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రతీ పండుగ మనకే కాదు ప్రకృతికి ఆనందం కలిగించాలి. ఖర్చు లేకుండా, తేలికగా నీటిలో కలిసిపోయే మట్టి విగ్రహాలు పర్యవరణానికి ఎంతో మేలు చేస్తాయని,గణేష్ పూజ ఆనందానికి ప్రతిక, ఆ ఆనందం ప్రకృతికి హాని కాకూడదు, మనం మట్టి గణేషుడిని ఎంచుకోవడం అంటే కేవలం ఒక పూజ కాదు అది మనం ప్రకృతి పట్ల కృతజ్ఞతా భావం చూపే శుభకర్యంగా భావించాలని అంజయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రాజు, ఉపాధ్యాయులు మహేశ్, గోవర్ధన్, శ్రీనివాస్, పద్మ, నర్సయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## పుస్తక ఆవిష్కరణ...

**సూర్య - పెద్దపల్లి రూరల్**

జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో క్రైస్తవ మైనార్టీలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ



కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ హాజరై పల్లె శాంతిరాజ్ రచించిన "భారతదేశ స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న క్రైస్తవులు" పుస్తకాన్ని ఆవిష్కరించారు. భారతదేశ సత్య చరిత్ర ఆధారితంగా స్వాతంత్ర ఉద్యమంలో అన్ని మతాల ప్రజలు పాల్గొన్నారని రచయిత శాంతిరాజ్ పేర్కొన్నారు. అయితే నేడు కొందరు సోషల్ మీడియా వేదికగా క్రైస్తవులను దేశద్రోహులుగా చిత్రీకరించే, పోస్టు పెడుతున్న నేపథ్యంలో ఈ పుస్తకం రాయాల్సి వచ్చిందని అన్నారు. క్రైస్తవుడైన కాళీ చరణ్ బెనర్జీ, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నాడని, అందులో భాగంగా పత్రికను నెలకొల్పి, బ్రిటీష్ పాలనలో అన్యాయానికి గురవుతున్న దేశ ప్రజల బానిస బతుకులను కన్నులకు కట్టినట్లు చూపుతు.. ప్రజలు స్వాతంత్ర సమరంలో పాల్గొనడానికి చైతన్యాన్ని తీసుకుని వచ్చిన వాడని తెలిపాడు. క్రైస్తవరాలైన రాజకుమారి అమృత్ కౌర్ గాంధీజీ బాటలో నడుస్తూ..స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న తెలియజేశాడు. స్వాతంత్రం వచ్చిన తరువాత.. మొట్టమొదటి మహిళ ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేస్తుందని తెలిపాడు. టైటాన్స్ జి, గాంధీతోపాటు దండి యాత్రలో పాల్గొన్నాడని పేర్కొన్నాడు. అంకమ్మ చేరియన్ బ్రిటీష్ పాలన నిరసిస్తూ ఉద్యోగాన్ని వదిలి స్వాతంత్ర సమరంలో పాల్గొన్నదని తెలిపాడు. నాటి క్రైస్తవ నాయకులు కొందరు స్వతంత్ర సమరంలో భాగంగా జైలు జీవితాన్ని అనుభవించిన సంఘటనలు ఉన్నాయని చరిత్ర ఆధారితంగా తెలియజేశారు. దేశ స్వతంత్ర సమరంలో అన్ని మతాల ప్రజలతో పాటు క్రైస్తవులు కూడా పాల్గొన్నారని, ఈ సత్యాన్ని గుర్తించాలని కోరారు. క్రైస్తవులు దేశ ద్రోహులు కారని,దేశ ప్రేమికులని తెలిపాడు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రముఖ క్రైస్తవ నాయకులు, పాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందించకపోవడం కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనం

**- ధర్మారంలో బీ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ధర్నా**

**సూర్య, ధర్మారం**

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని ధర్మారం మండల బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులు మండిపడ్డారు. యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్న రైతుల పక్షాన పోరాటం కోసం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటి మరియు పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాలతో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళ వారం నాడు ధర్నా మరియు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాచూరి శ్రీధర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత తో నెలకొన్న యూరియా కొరత పట్ల పాలకులు దృష్టి పెట్టి రాష్ట్రంలోని రైతులందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియా అందజేయాలని లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతుల తిరుగుబాటు తప్పదని ,రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరు బాట



పడుతుందని తెలియజేశారు. గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి నేతృత్వంలో యూరియా కొరత లేకుండా రైతులు ఇబ్బంది పడకుండా ఉన్నారని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా కొరతతో రైతులు చెప్పులు లైన్ లో పెట్టి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారని మాట్లాడారు, కెసిఆర్ గారు రైతు పక్షపాతిగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో రైతులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య, బోయినపల్లి**

మండలం తడగొండ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన నాగి నర్సమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ఆటో యూనియన్ తరపున 25 కిలోల బియ్యం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు కొండ శంకరయ్య, గుడి శేఖర్ రెడ్డి, సావణ పల్లి రాజు, ఉయ్యాల శ్రీనివాస్, గౌస్, బషత్, కట్ట భాస్కర్, కోరవు రాజు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఉచిత మట్టి గణపతుల పంపిణీ

**సూర్య, యైటింక్లైన్ కాలనీ**



అభయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాదికీ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఉచిత మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా SO,2 GM మాలోతు రాముడు హాజరై మట్టి గణపతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, రవీందర్ ప్రకాష్, మూర్తి, అన్నపూర్ణ, రమ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు సహకరించిన వారందరికీ ట్రస్ట్ చైర్ పర్సన్ వెల్ది కవిత, అనంత రాములు, ధన్యవాదాలు తెలిపారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

**- ఎంపీఓ ఆరిఫ్ హుస్సేన్**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కాల్వ శ్రీరాంపూర్ మండల



పరిషత్ అధికారి (ఎంపీఓ)ఆరిఫ్ హుస్సేన్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని శ్రీరాంపూర్,పందిళ్ళ గ్రామాలను సందర్శించారు. పారిశుద్ధ్య పనుల్లో భాగంగా పందిళ్ళ గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను ముళ్ళకంపలను తొలగించారు. శ్రీరాంపూర్‌లో మురికి కాలువలు శుభ్రం చేయించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని ముందస్తు జాగ్రత్తల గురించి ,ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. గ్రామాల్లో జరుగుతున్న నిరంతర పారిశుద్ధ కార్యక్రమాలను గూర్చి పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు గ్రామపంచాయతీ సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు మహేందర్, ప్రసాద్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మనీ జ్యోతి క్లినిక్ ఆర్ఎంపీ వైద్యులు కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ సన్ రైజ్ హాస్పటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.



సన్ రైజ్ ఆస్పత్రి వైద్యులచే ఈసీజీ, బీపీ, షుగర్,కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఉచిత వైద్య శిబిరంలో ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి పరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా మందులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్ రైజ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో డాక్టర్ కుమార్ కోరిక మేరకు కాల్వ శ్రీరాంపూర్ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో ఈసీజీ ,బీపీ, షుగర్, కంటి వైద్య,పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ సర్పంచులు ఆడెపు శ్రీదేవి రాజు, మాదాసి సతీష్, ఎనగంటి రవి, అల్లం దేవేందర్, రానవేన శ్రీనివాస్,ఆడేపు శ్రీనివాస్, ఆషాడపు సురేష్,తాత సాయి కృష్ణ, వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - జీఎంలు నరేంద్ర, కొలిపాక

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జీఎంలు నరేంద్ర సుధాకర రావు(ఆర్జీ-3), కొలిపాక నాగేశ్వరరావు (ఏపిఏ)లు అన్నారు. ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ప్రతినిధులతో మంగళవారం జీఎం కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో సెంటినరీ కాలనీ క్వార్టర్స్ లో ఉన్న అంతర్గత రోడ్లు మరమ్మతులు చేసి, బి.టి కోటింగ్ వేయించడం, జి.యం కార్యాలయం నందు కార్యక్రమాలు నిర్వహించడం కొరకు షెడ్ నిర్మించడం, సిహెచ్ పి చెక్ పోస్ట్ దగ్గరి నుండి సైట్ ఆఫీస్ కు వెళ్ళే దారిలో ఉన్న రోడ్డు ను సైడ్ మట్టితో వెడల్పు చేయడం, వి.టి.సి ట్రైనింగ్, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ తరగతులకు వచ్చేవారికి మరుగుదొడ్లు, మోటార్ సైకిల్ షెడ్ ను నిర్మించడం, సెంటినరీ కాలనీ, 8వ కాలనీల నుంచి అడ్రియాల లాంగ్ వాల్ గని కి వెళ్ళే రోడ్డు కు ఇరుప్రక్కల రోడ్డు పైకి వచ్చిన చెట్లను తొలగించడం, ఓసి పి-1 లోని ఎస్ అండ్ డి సెక్షన్ కు అంబులెన్స్ రావడానికి మార్గాన్ని ఏర్పాటు చేయడం, డిస్పెన్సరీ పైకప్పు మధ్యలో ఖాళీగా ఉన్న ప్రదేశంలో రేకులు వేయడం, ఫిజియోథెరపీ కొరకు రూమ్ ను ఏర్పాటు చేయడం, ఉద్యోగులకు ఏకరూప దుస్తుల పంపిణీ చేసిన నెలలో కుట్టు కూలీ డబ్బులను చెల్లించడం, ఓసీపీ-2 షెడ్ వెనుక, ప్రహరి గోడ మధ్యలో పెరిగినటువంటి పిచ్చి మొక్కలను, చెత్త శుభ్రం చేయడం, సెంటినరీ కాలనీ సి-2 క్వార్టర్స్ నుంచి వచ్చే వర్షపు నీరు, డ్రైనేజీ నీరు పోవడానికి ఐఎన్టియుసి ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం ముందు నుంచి వెళ్లే కాలువలో కలిపే విధంగా డ్రైనేజీ ని ఏర్పాటు చేయడం, లాంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జీఎంలు నరేంద్ర సుధాకరరావు, కొలిపాక నాగేశ్వరరావు లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదే విధంగా కార్పొరేట్ కార్యాలయం పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు గడ్డం తిరుపతి, సాయి కృష్ణ, బెల్లం శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖర బాబు, కె.యాదయ్య, ఎస్వోటు జీఎంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్. వెంకటరమణ, జె.రాజశేఖర్, కె.జనార్ధన్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, కాశీ విశ్వేశ్వర రావు, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, షబీరుద్దీన్, నాగేశ్వరరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వల ప్రాజెక్టు పునర్నిర్మాణం కై ఎమ్మార్వోకి మెమోరండం

**సూర్య, వీణవంక**




భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మంగళవారం వీణవంక మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో కల్వల ప్రాజెక్టు పునర్నిర్మాణం కోసం ఎమ్మార్వో కి మెమోరండం అందజేశారు. ఈ మెమోరండం పై ఎమ్మార్వో సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా నాయకుడు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి గండి పడి నిర్మాణం చేయని పరిస్థితుల్లో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం పట్టించుకోని ఎడల స్థానిక ఎమ్మెల్యే దాని పైన ఎలాంటి స్పందన లేదని, సొంత మండలం ఆయన గ్రామ పరివాహక ప్రాంత రైతులకు సాగునీరు అందించే ప్రాజెక్టుపై ఎలాంటి చొరవ చూపకపోవడం ఆయనకు మండలం మీద ఉన్న ప్రేమకు నిదర్శనం అని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 20 సంవత్సరాల క్రితం అధికారంలో ఉన్నప్పుడు గండి పడ్డప్పుడు ఈ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ కు ఓట్లు వేయలేదని ఆ ప్రాజెక్టు నిర్మాణానికి ఆ ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపలేదని, గతం లాగానే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే ధోరణితో వ్యవహరిస్తున్నదని తెలిపారు. ఈ విషయం పై స్పందించకుంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించడం వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిహెచ్. నరసింహ రాజు, రామిడి ఆదిరెడ్డి, గొడుగు వినోద్, రవీందర్, లింగారెడ్డి, కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, మారుమూల కొమురయ్య, దాట్ల వీరా స్వామి, ఎల్లా గౌడ్, బొబ్బల శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, దాసరపు రాజు, బాలసాని సంపత్, కొండల్ రెడ్డి, నారాయణ దాసు, హరీష్, వీరా రెడ్డి, వరుకొలు రాజు, బూత్ అధ్యక్షులు అశోక్, సంతోష్, యాదగిరి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, ఐలయ్య, అరవింద్, ముడిక కుమార్, తోడేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1న కోరుట్లకు రానున్న"పద్మ శ్రీ" మంద కృష్ణా మాదిగ

## - వృద్ధుల,వికలాంగుల, బీడీ కార్మికుల మహాగర్జన సన్నాహక సదస్సు విజయవంతం చేయండి

## - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ - ఎంఎస్పీ.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ

**కోరుట్ల ప్రతినిధి.**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మండల ఇంచార్జ్ దయ్యాల హనుమంతు మరియు బిహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వృద్ధులు వికలాంగులతో సమావేశం నిర్వహించి వృద్ధుల వికలాంగుల వితంతువుల చేయూత పింఛనుదారుల మరియు బీడీ కార్మికుల, "సన్నాహక సదస్సు"ను విజయవంతం చేయాలని కోరారు ముఖ్య అతిధులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్పల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లో సెప్టెంబర్ 1,న ఆసరా పెన్షన్లు పెంపు కొరకు కోరుట్ల, నియోజకవర్గ స్థాయి వృద్ధుల,వికలాంగుల "మహా గర్జన" "సన్నాహక సదస్సు" కు ముఖ్య అతిథిగా "పద్మ శ్రీ" మంద కృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా వృద్ధులు వితంతుల,వికలాంగులతో సన్నాహక సమావేశం నిర్వహిస్తారని హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000/-, ఇతర ఆసరా పెన్షన్లు 4000/- తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/-,లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటై 20నెలలు గడుస్తున్న వృద్ధులను,వితంతులను, వికలాంగులను,ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో మరియు సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రేంత్ ప్రకారం 4శాతం ఉద్యోగాలు బర్తి చేయాలి.వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10లోపు సవరించాలి.ఎస్.ఆర్.డి జి.ఓ. ను తక్షణమే ఇవ్వాలి. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4శాతం రిజర్వేషన్ కల్పించాలి, క్యారీ పార్వాడ్ చేసి ఉద్యోగాలను బర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరిదాస్, కనుక మహేష్, నాగరాజు, మల్లేష్, నరసయ్య, శేఖర్, దేవయ్య, నరేష్,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు వినాయక చవితి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో ముందస్తు వినాయక చవితి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు రేగడి మట్టి తెచ్చి చక్కనైన గణపతి విగ్రహాలను తయారు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట, పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భారతీయుల అతిముఖ్య పండుగలలో ఇది ఒకటని, పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారని, ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలతో పండుగను జరుపుకోవాలని పలువురు విద్యార్థులకు వివరించారు. న్యూ శాతవాహన హైస్కూల్, శస్త్ర పబ్లిక్ స్కూల్ లతో పాటు పలు ప్రభుత్వ, పాఠశాలల్లో వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు వెంకటేశ్వర్లు, వేణు మాధవ్, ప్రిన్సిపాల్ ముంజాల సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచితంగా వినాయక మట్టి విగ్రహాలు పంపిణీ

**సూర్య ధర్మపురి**



జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. వినాయక చవితిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు మంగళవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం పక్షాన దేవస్థాన రాజగోపురం ముందు పర్యావరణ పరిరక్షణ కొరకై గ్రామస్థులకు, భక్తులకు దేవస్థాన ఈఓ సంకటాల శ్రీనివాస్, దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుల చేతులమీదుగా మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్ ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, సభ్యులు రాపర్తి సాయికిరణ్, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులను తయారుచేసిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**సూర్య మల్యాల**

మల్యాల మండలం నూకపల్లి మోడల్ స్కూల్లో పి ఎం శ్రీ యూత్ ఎకో క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆదిత్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ లో అందరి బాధ్యత అని అన్నారు పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులు మట్టి విగ్రహాలను తయారుచేసి పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాల భద్రత కోసం ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి

**సూర్య గంగాధర**



గంగాధర మండలంలోని గ్రామలలోగణేష్ మండపాలను ఏర్పాటు చేసే గణేష్ ఉత్సవ నిర్వాహకులకు భద్రత , బందోబస్తు కోసం గణేష్ ఆన్లైన్ నమోదు తప్పనిసరి అని ఎస్సై వంశీ క్రిష్ణ తెలిపారు. పోలీస్ శాఖ రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబందించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ , మండపాలకు సంబందించిన సమాచారం కోసం మాత్రమే రూపొందించినది అన్నారు. ఈ సమాచారం ద్వారా భద్రత , బందోబస్త్ ఏర్పాటు చేయడానికి పోలీస్ వారికి సులువుగా ఉంటుందని తెలిపారు. గణేష్ మండపాలా వద్ద పేకాట, లౌడ్ స్పీకర్స్ వాడడం, న్యూసెన్స్ చేయరాదన్నారు. ఫైర్ సేఫ్టీ, కరెంట్ పోల్ కు దూరంగా ఉండాలని, నిర్వహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సామజిక మాద్యమాలలో వచ్చే ఎలాంటి అసత్య ప్రచారాలను నమ్మకూడదని , ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్న ,నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని గ తెలిపారు. నిర్వహకులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- ఎస్.ఐ..కె. రాజు**

**సూర్య రామడుగు**

రామడుగు మండలం మండలంలోని అన్ని గ్రామాల గణేష్ ఉత్సవాల నిర్వహించే కమిటీ నిర్వాహకులను ఇతర మతస్తులను గణేష్ ఉత్సవాలు ముగిసే అంతవరకు మండలంలో శాంతియుతంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రామడుగు మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల సబ్ ఇన్స్పెక్టర్ రాజు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈ పండుగను సురక్షితంగా పర్యావరణ హితంగా జరుపుకోవడానికి కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ జాగ్రత్తలు ముఖ్యంగా మండపాల ఏర్పాటు నిమజ్జనం పర్యావరణ పరిరక్షణభద్రతకు మండపాల ఏర్పాటు, భద్రతా జాగ్రత్తలు గణేష్ మండపాన్ని ఏర్పాటు చేయాలంటే పోలీసుల నుండివిద్యుత్ శాఖ నుండి స్థానిక అధికారుల నుండి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి అని



సూచించారు.అగ్ని ప్రమాద ప్రమాదాలు జరగకుండా మండపాల వద్ద ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్లు జరగకుండా జాగ్రత్తపడాలి. ఐఎస్ఐ మార్క్ ఉన్న విద్యుత్ తీగలను మాత్రమే వాడాలి. అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఉంచాలి. మండపం వద్ద కొవ్వొత్తులు దీపాలు వెలిగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. సీసీ కెమెరాలు వాలంటీర్లు భద్రత కోసం మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. భక్తుల రద్దీని నియంత్రించడానికి వాలంటీర్లను నియమించుకోవాలి. ధ్వని కాలుష్యం: డీజేలను వాడకుండా, ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే సౌండ్ సిస్టమ్‌లను ఉపయోగించాలి. రాత్రి 10 గంటల తర్వాత మైకుల వినియోగం తగ్గించాలి. నిమజ్జనం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యుత్ తీగల పట్ల జాగ్రత్త: విగ్రహాలను నిమజ్జనం కోసం తరలించేటప్పుడు, దారిలో విద్యుత్ తీగలు, స్తంభాలు ఉన్నాయేమో చూసుకోవాలి. వీలైతే విద్యుత్ సిబ్బంది సహాయం తీసుకోవాలి. రద్దీ నియంత్రణ. నిమజ్జనం సమయంలో రద్దీ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల, పిల్లలు, వృద్ధులు, మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.నీటిలో నిమజ్జనం: నదులు, చెరువు లు, సముద్రంలో నిమజ్జనం చేసేటప్పుడు లోతు గా ఉన్న ప్రాంతాలకు వెళ్ళకుండా జాగ్రత్తపడాలి. భద్రతా సిబ్బంది సహాయం తీసుకోవాలి. ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా వినాయక చవితి పండుగను ఆనందంగా సురక్షితంగా జరుపుకోవాలనిఎటువంటి గొడవలకు తావివ్వకూడదని ఏవైనా చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడినచో కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐకే రాజు తెలిపారు.

## కామ్రేడ్ రవన్నకు విప్లవ శుభాకాంక్షలు

**సూర్య గన్నేరువరం**



CPI(ML) పార్టీ అనుబంధ ప్రజా సంఘాలలో 35 ఏళ్లుగా కృషి చేసి, రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన కామ్రేడ్ భామండ్ల రవీందర్ (రవన్న) కి కరీంనగర్ జిల్లా రైతు కూలీ సంఘం తరఫున విప్లవ అభినందనలు తెలిపారు. మానకొండూరు నియోజకవర్గం గన్నేరువరం మండలం చీమలకుంటపల్లి గ్రామానికి చెందిన రవన్న విద్యార్థి ఉద్యమాల నుంచి రైతు కూలీ సంఘాల వరకు పలు బాధ్యతలు నిర్వహించి, పేదల హక్కుల కోసం పోరాడిన నాయకుడని జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మాషం అంజనేయులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ జోగు శంకర్, ముత్తంగి వసంత, పెద్దల సంగీత, మాతంగి మహేందర్, ఉప్పులేటి పరుశరాములు, జక్కనపల్లి బాబు, జోగు అనిత తదితరులు పాల్గొన్నారు.

## హమ్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ

**సూర్య కరీంనగర్ టౌన్**



హామ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో యోగా చేస్తున్నటువంటి వారికి మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలియజేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసినటువంటి విగ్రహాలను నెలకొల్పి దాని నిమర్జనం చేసినప్పుడు కలిగే అనర్థాలను దృష్టిలో పెట్టుకొని మనందరం కూడా మట్టి గణపతిని పూజించాలని అని తెలిపారు. అలాగే రేపు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మా సంస్థ పక్షాన 200 మట్టి గణపతులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు దనపురి సాగర్ కోశాధికారి తిరుపతి సభ్యులు మనోజ్ కుమార్ ముండద ఇతరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుని వ్యాఖ్యలపై బిజెపి నిరసన

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దిష్టి బొమ్మ దహనం చేసి, నిరసన తెలపడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు మహేష్ కుమార్ గౌడ్ జనహిత పాదయాత్రలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ దొంగ ఓట్లతో గెలిచారని అనడం తన అవివేకానికి నిదర్శనం అని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి కూడా దొంగ ఓట్ల ద్వారానే వచ్చిందో మహేష్ కుమార్ గౌడ్ సమాధానం చెప్పాలని, కరీంనగర్ ప్రజలకు అలాగే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో కైలాసకోటి గణేష్, పల్లపు రవి, బచ్చు శివన్న, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, రాకేష్ ఠాకూర్, మోడం రాజు, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్, మురికి మహేష్, యాంసాని సమ్మయ్య, ముకుందా సుధాకర్, అప్పాల రవిందర్, రామస్వామి, ఉడుగుల మహేందర్, గట్టు రాకేశ్, ఆకుల పోచయ్య, శంకర్, సిరియాల విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు



## మహేశ్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం

**- ప్రజలను అవమానించినందుకు క్షమాపణ చెప్పాలంటూ బీజేపీ డిమాండ్**

**సూర్య గన్నేరువరం**

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు మండిపడ్డారు. "కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్‌ను ఖతం చేసే పిచ్చి యాత్ర చేస్తున్న మహేశ్ గౌడ్, ఉమ్మడి కరీంనగర్ ప్రజలను అవమానించేలా మాట్లాడారు" అని మండల బీజేపీ అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ అన్నారు. 'జగిత్యాల, చొప్పదండి, కరీంనగర్‌లో దొంగ ఓట్లతో బండి సంజయ్ గెలిచారని చెప్పడం కరీంనగర్ ప్రజలను దొంగలని పిలిచినట్టే. వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు.మహేశ్ గౌడ్ గతంలో "బండి సంజయ్ బీసీ కాబట్టే అధ్యక్ష పదవి నుంచి తీసేశారు" అని అన్నారు. ఇప్పుడు "బండి సంజయ్ దేశ్ ముఖ్, దొర" అంటూ విరుద్ధ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కరివేద మైపాల్ రెడ్డి, సొల్లు అజయ్ వర్మ, ఎలేటి చంద్రారెడ్డి, పుల్లెల రాము, బండి తిరుపతి, అటికం రామచంద్రం, నందికొండ సురేందర్, పైడి మహేందర్, గాద వెంకన్న, కాంతాళ రాజిరెడ్డి, బుర్ర మల్లేశం, శ్రీధర్ రావు, గట్టు కిషన్, వంగల రాజిరెడ్డి, వడ్ల తేజ, దుర్శేటి అజయ్, నేషనల్ చరణ్, నాంపల్లి సాయిరాం, షేక్ మొహమ్మద్ మాజిద్, ఎండి ఇమ్రాన్‌పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల ప్రతిమల పంపిణీ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా భగవంతుని కృపతో పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఉద్దేశంతో మట్టి వినాయకుల ప్రతిమలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్: చిట్టుమల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి: కాచం రాజేశ్వర్,కోశాధికారి:బొల్లం శ్రీనివాస్. సంకష్ట కన్వీనర్/ డైరెక్టర్: రాచమల్ల భద్రయ్య, డైరెక్టర్స్:నల్ల మహేందర్, తొడుపునూరి తిరుపతి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి చింతల కిషన్ పటేల్ పాల్గొన్నారు.

## చందుర్తి పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన ఏఎస్పి శేషాద్రిని రెడ్డి.

**- వినాయక నిమర్జనాలు, స్థానిక ఎన్నికల్లో శాంతి భద్రతలపై పలు సూచనలు.**

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల పోలీస్ స్టేషన్ను వేములవాడ సబ్ డివిజన్ ఏ.ఎస్.పి శేషాద్రిని రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. రాబోయే వినాయక నిమర్జనాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో పూర్తి చేయాలని, అలాగే విజిబుల్ పోలీసింగు కు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె ఆదేశించారు. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని సిబ్బందికి సూచించారు.గ్రామ పోలీస్ అధికారులు గ్రామాలలోని వినాయక మండపాలను తరచూ పరిశీలించి, పరిస్థితులను తెలుసుకోవాలని, అల్లర్లు, గొడవలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె పిలుపు నిచ్చారు. మండలంలోని వినాయక మండప నిర్వాహకులు కూడా పోలీస్ శాఖతో సహకరించి ప్రశాంత వాతావరణంలో నిమర్జన కార్యక్రమాలు పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రమేష్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ సరస్వతీ శిశు మందిర్ స్కూల్లో సైన్స్ ఫెయిర్

**సూర్య కరీంనగర్ టౌన్**

స్థానిక కరీంనగర్ లోని సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరిగింది. ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని ఊహించలేము . విద్యార్థులు మేధస్సుకు పదునుపెట్టి అద్భుతమైన ప్రదర్శనలు చేశారని, భవిష్యత్తులో భావిశాస్త్రజ్ఞులుగా చిన్నారులు ఎదగాలని జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి పాల్గొని విద్యార్థుల ప్రదర్శనలు వీక్షించారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, గోలి పూర్ణ చందర్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, కొత్తూరి ముకుందం, గట్టు రాంప్రసాద్, డాక్టర్. ఎలగందుల శ్రీనివాస్,పులాల శ్యామ్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి తదితరులు హర్షం వ్యక్తం చేశారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.



## స్టార్ హెల్త్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ

**సూర్య కరీంనగర్**

వినాయక చవితి సందర్భంగా పర్యావరణ హితంగా మట్టి గణపతుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ కుమార్ గోపు మాట్లాడుతూ "మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూనే పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి. రసాయనాలతో తయారయ్యే విగ్రహాలు జలవనరులకు, పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలిగిస్తాయి. అందుకే మట్టి గణపతుల వినియోగం అత్యంత అవసరం. ప్రజల్లో ఈ అవగాహన పెంచేందుకు మా సంస్థ తరఫున మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు సమాజంలో పర్యావరణ చైతన్యం పెంపొందించడం తమ సంస్థ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్టార్ హెల్త్ ప్రతినిధులు, స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం

# అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్‌లో చేరండి

**- జిల్లా అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ**

**సూర్య-గోదావరిఖని**



యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం సాంకేతిక కోర్సులను ఉచితంగా అందిస్తున్న రామగుండం అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ లో చేరేలా ప్రోత్సహించాలని మెప్మా ఆర్.పి లను పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ కోరారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం వయోజన విద్యా శాఖ, మెప్మా ఆధ్వర్యంలో నవ భారత్ సాక్షరతా కార్యక్రమం 'ఉల్లాస్' లో భాగంగా మండల స్థాయి శిక్షణా కార్యక్రమం, అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ అందిస్తున్న కోర్సులపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరుణశ్రీ పాల్గొని మాట్లాడుతూ ఐటిఐ లను ప్రభుత్వం ఆధునీకరించి డిమాండ్ లో ఉన్న కోర్సులను ప్రవేశపెట్టి నైపుణ్యం పెంపొందించి ప్లేస్ మెంట్ కూడా ఇప్పించే అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్‌లుగా తీర్చి దిద్దడం జరిగిందని చెప్పారు. ఆసక్తి ఉన్నవారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా స్వశక్తి మహిళా సంఘాలకు వారి కుటుంబాలకు ఆర్.పి లు అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే 15 ఏళ్ల అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దల కోసం ప్రాథమిక జాతీయ అక్షరాస్యత కార్యక్రమం ఉల్లాస్ - న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రామ్ గురించి కూడా అవగాహన కల్పించాలని అన్నారు. చదువు మధ్యలో వదిలేసిన వారికి ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ అవకాశాల గురించి వివరించి చెప్పాలని చెప్పారు. రామగుండం ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ సురేందర్ మాట్లాడుతూ ఒక సంవత్సరం కాల వ్యవధి కలిగిన మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ తయారీ టెక్నీషియన్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్ తో పాటు రెండు సంవత్సరాల కాల వ్యవధి కలిగిన సి.ఎన్.సి మెషినింగ్ టెక్నీషియన్, వర్చువల్ అనాలిసిస్ అండ్ డిజైనర్, ఎలక్ట్రిక్ వెహికల్ మెకానిక్ కోర్సులలో సీట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. లేబర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ కె .ప్రసాద్ మాట్లాడుతూ అసంఘటిత కార్మికులు ప్రభుత్వం కల్పించే ప్రయోజనం పొందడానికి 'ఇ-శ్రమ్' పోర్టల్ లో నమోదు చేసుకొని అర్హులకు అవగాహన కల్పించాలని అన్నారు. రామగుండం మండల విద్యాధికారి జి.మల్లేశం మాట్లాడుతూ 16 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వరకు వయస్సు కలిగిన వాళ్ళు కూడా అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ లో ప్రవేశం పొందవచ్చని అన్నారు. జాతీయ అక్షరాస్యతా కార్యక్రమ లక్ష్యం నెరవేర్చడానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యావంతులు సేవా భావంతో ముందుకు వచ్చి స్వచ్ఛంధ బోధకులుగా వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక చైతన్య కేంద్రాల్లో బోధించాలని అన్నారు. అభ్యాసకులు, స్వచ్ఛంద బోధకులు ఉల్లాస్ యాప్ లో స్వయంగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వయోజన విద్యా శాఖ అభ్యాసకుల కోసం రూపొందించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటిఐ శిక్షణాధికారి విద్యా సాగర్ రెడ్డి, మెప్మా టిఎంసి మౌనిక, సిఒలు, మెప్మా ఆర్.పి లతో పాటు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల గృహ నిర్బంధం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రైతు సమస్యలపట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ తహశీల్దారుకు వినతిపత్రం సమర్పించడానికి వెళుతున్న బిజెపి నాయకులను మంగళవారం పోలీసులు మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి క్యాంపు కార్యాలయంలో గృహ నిర్బంధం చేశారు. ప్రభుత్వ నిభంధ చర్యలపై బిజెపి నేతలు భగ్గుమన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతాపార్టీ మాజీ పార్లమెంటు కన్వీనర్ ఠాకూర్ రాంసింగ్ మాట్లాడుతూ బిజెపి పేరువింటేనే కాంగ్రెస్ నాయకుల వెన్నులో వణుకుపుడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గద్దెనెక్కముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రోజుకో కొత్త నాటకాన్ని మొదలుపెడుతూ తెలంగాణా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపించారు. రైతులకు ఏకకాలంలో రూ.రెండులక్షల రుణమాఫీ, రైతుభరోసా ఎటుపోయాయని రాంసింగ్ ప్రశ్నించారు. రైతుల సంక్షేమమై ప్రజాస్వామ్య పద్దతిలో ప్రజలకోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని తేల్చి చెప్పారు. ప్రజాపోరాటాలు భాజాపాకు కొత్తకాదని, పోలీసుల నిర్బంధంతో తమను ఆపలేరని, భవిష్యత్తులో సైతం ప్రజలపక్షాన పోరాడడానికి కాషాయ సైనికులు సిద్దంగా ఉన్నారని రాంసింగ్ స్పష్టం చేశారు. బిజెపి నాయకులు జంగా చక్రధర్ రెడ్డి, కడారి అశోక్ రావు, పల్లె సదానందం, పర్స సమ్మయ్య, ఎల్లంపల్లి శ్రీనివాసరావు, చిలివేరి ఓదెలు, మౌటం నర్సింగం, అక్కెపల్లి క్రాంతికుమార్, తూడి రవీందర్, ఎండి షహీం, కొమిరిశెట్టి రమేష్, సోదాబాబు, సతీష్, రేవెల్లి సందీప్, బటేష్, తిరుపతి, లక్ష్మినారాయణ, పర్శ శంకర్, బండ కరుణాకర్, శ్రీకాంత్, వెంకటేష్, శ్రీకాంత్, పయ్యావుల శ్రీనివాస్, సదానందం, కొమ్ము తిరుపతి, జిట్టి రాజు, వెంకటకృష్ణ, హర్ష తదితరులు ఉన్నారు.



## సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలి

**- కాల్వ శ్రీరాంపూర్ తహసీల్దార్ పుల్లూరి జగదీశ్వరరావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలని కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ పుల్లూరి జగదీశ్వరరావు అన్నారు.వయోజన అక్షరాస్యతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస్ మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో తహసీల్దార్ జగదీశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉల్లాస్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. వివిధ కారణాల వల్ల 15 సంవత్సరాలు ఆ పైన చదువుకోని వయోజనులందరూ ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతతో పాటు కీలకమైన జీవన నైపుణ్యాలు నేర్చుకుంటారని, మన రాష్ట్ర భాష సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ఉల్లాస్ బోధన అభ్యసన సామాగ్రిని రూపొందించడం జరిగిందన్నారు. చదువు నేర్చుకున్న వారికి సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని, తద్వారా పై చదువులు కొనసాగించవచ్చని ఈ ఉద్యమంలో మనమంతా స్వచ్ఛందంగా పాల్గొని మన రాష్ట్ర అక్షరాస్యత స్థాయిని అగ్రస్థానంలో నిలపాలని తహసిల్దార్ తెలిపారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ మాట్లాడుతూ పాఠశాల విద్యావకాశం పొందని 15 సంవత్సరాలు ఆపై పడిన నిరక్షరాస్యులను అక్షరాసులుగా చేయడమే ఉల్లాస్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పట్టభద్రులు, విశ్రాంత ఉద్యోగులు సేవాభావంతో ముందుకు వచ్చి స్వచ్ఛంద బోధకులుగా సామాజిక చైతన్య కేంద్రాల్లో బోధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయిలో శిక్షణ తీసుకున్న ఆర్పిలు అత్తె రాజారం, పులి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు వివిధ గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను పూజించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని జండా చౌరస్తా వద్ద పెద్దపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరై మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించాలని అన్నారు. మట్టి విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేయడం ద్వారా జీవరాసులకు ఎటువంటి హాని ఉండదని వివరించారు. స్వచ్ఛంద సంస్థలు మట్టి వినాయకులను పంపిణీ చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప,మాజీ కౌన్సిలర్లు,మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ గణాంకాల అధికారుల సర్వే


**సూర్య మంథని రూరల్**



కేంద్ర గణాంక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ గణాంక కార్యాలయం కరీంనగర్ బృందం మంథని మండలం బట్టుపల్లి గ్రామంలో మంగళవారం సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో వ్యవసాయేతర రంగంలోని చిన్న వ్యాపారాల ఆర్థిక పరిస్థితిని, వాటి పనితీరును తెలుసుకోవడం జరిగిందని వారు తెలిపారు. అసంఘటిత సేవా రంగం, అసంఘటిత భవన నిర్మాణాలపై అయ్యే ఖర్చులు, ఆదాయములు సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ గణాంక శాఖ ముఖ్య కార్యాలయం అధిపతి శ్రీగోవర్ధన, శ్రీనివాసరావు, ఆకు బత్తిని శ్రీనివాస్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, కొటం శ్రీకాంత్, బట్టుపల్లి గ్రామ కార్యదర్శి శ్యాంప్రసాద్, బట్టుపల్లి కారోబార్ రమేష్, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లారీ బస్సు ఢీ - పలువురికి గాయాలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఆర్టీసీ బస్సు, లారీ ఢీకొని పలువురికి గాయాలైన దుర్ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లిలో చోటుచేసుకుంది. తంగళ్లపల్లి మండలం పద్మనగర్ శివారులో మంగళవారం రాత్రి ఈ దుర్ఘటన జరిగింది. సిద్దిపేట నుండి సిరిసిల్ల వస్తున్న ఆర్టీసీ బస్సును సిరిసిల్ల నుండి హైదరాబాదు వెళుతున్న లారీ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో 20 మందికి పైగా ప్రయాణికులు గాయపడ్డారు. దుర్ఘటన జరిగిన సమయంలో ఆర్టిసి బస్సులో 120 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. గాయపడ్డ వారికి సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కష్ట కాలంలో రైతులకు అండగా శ్రీరాంపూర్ సహకార సంఘం

**- శ్రీరాంపూర్ సహకార సంఘ చైర్మన్ చదువు రాంచంద్రా రెడ్డి**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కష్ట కాలంలో రైతులకు యూరియా అందిస్తూ శ్రీరాంపూర్ సహకార సంఘం అండగా నిలుస్తుందని సహకార సంఘ అధ్యక్షులు చదువు రాంచంద్రా రెడ్డి తెలిపారు. పిఎసిఎస్ శ్రీరాంపూర్‌లో చైర్మన్ చదువు రాంచంద్రా రెడ్డి మాట్లాడుతూ, రైతులకు ఈ సీజన్ లో ఎలాంటి ఇబ్బందులు కలగవద్దని భావించి పెద్దపల్లి శాసన సభ సభ్యులు విజయ రమణా రావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీమాల, ఏవో నాగార్జున ల సంబంధిత అధికారుల కృషి తో ముందస్తు ప్రణాళికతో యూరియా బస్తాలను సహకార సంఘానికి తెప్పించి యూరియా బస్తాల కొరత లేకుండా రైతుల అవసరాలను తీరుస్తున్నామని తెలిపారు. గత సీజన్ లో తేది.01-04-24 నుంచి తేది.25-08-24 వరకు 11,872 బస్తాలు విక్రయించగా, ఈ సీజన్ లో తేది.01-04-25 నుంచి తేది.25-08-25 వరకు 13741 బస్తాలు విక్రయించడం జరిగిందని తెలిపారు. రైతులు ఎక్కువగా సహకార సంఘం మీదనే ఆధారపడుతున్నందున వారి అవసరాలకు అనుగుణంగా యూరియా బస్తాలు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, రైతులకు అవసరాలకు అనుగుణంగా యూరియా కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# వైద్య, ఆరోగ్య శిబిరాలు నిర్వహించిన ప్రభుత్వ వైద్య అధికారులు

**సూర్య, జమ్మికుంట రూరల్:**
జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రభుత్వ వైద్యాధికారులు మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండలం నగరం, జగ్గయ్యపల్లి గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించారు. కోరపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో డాక్టర్ హిమ బిందు ఆధ్వర్యంలో కాలనీలోని వృద్ధులకు, సుమారు 50 మందికి పైగా కాలనీ వాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పలువురు జ్వర పీడితులకి రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. ఈ వైద్య శిబిరానికి వచ్చిన వారికి అసంక్రామిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు ఇచ్చారు. అనంతరం సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, డ్రై డే, మహిళలకు ఆరోగ్య మహిళా




ప్రోగ్రాం పై అవగాహన కల్పించారు. దోమల నివారణ, అవి కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. అదే విధంగా జమ్మికుంట మండలంలోని నగరం గ్రామంలో డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, 48 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది. ముగ్గురు జ్వర పీడితులను గుర్తించి, వారి రక్త పూతల నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించడం జరిగింది. అదే విధంగా ఆర్డీటీ కిట్స్ ద్వారా మలేరియా, డెంగీ పరీక్షలు చేయడం జరిగింది. అదే విధంగా జగ్గయ్యపల్లి గ్రామంలో డాక్టర్ ఫర్హానుద్దీన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 57 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది. 11 మందికి ఆర్డీటీ కిట్స్ ద్వారా మలేరియా, డెంగీ, జాండిస్ పరీక్షలు చేయడం జరిగింది. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెంలో డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ చందన ఆధ్వర్యంలో సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 94 మందికి చిన్న చిన్న దగ్గు, జలుబు, జ్వరం ఉన్న వారికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది. అసంక్రామిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం వ్యాధులు ఉన్న వారిని గుర్తించి, పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫర్హానుద్దీన్, డాక్టర్ కార్తీక్, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ చందన, డాక్టర్ మహెూన్నత పటేల్, డాక్టర్ జాన్సీ, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్స్ సదానందం, అరుణ కుసుమకుమారి, దేవేందర్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ ఇబ్రహీం, ఐసిటిసి కౌన్సిలర్ మహిపాల్, ఏఎన్ఎం లు శ్యామల, రమ, సరళ, మంజుల, రజిత, రమాదేవి, ఆశా కార్యకర్తలు కల్లెపల్లి సంధ్య, రాజేశ్వరి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాలు ఎత్తివేతకు కుట్ర చేస్తే తిరుగుబాటు తప్పదు

**- సింగరేణిని నట్టేట ముంచనున్న కాంగ్రెస్, ఏఐటియుసి - ఆర్జీ-3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**
సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాలు ఎత్తివేతకు కుట్ర చేస్తే తిరుగుబాటు తప్పదని టిబిజికెఎస్ యూనియన్ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య హెచ్చరించారు. సెంటినరీ కాలనిలోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికుల అనారోగ్యాలను దృష్టిలో పెట్టుకొని కారుణ్య నియామకాలను అమలు చేసిన ఘనత తొలి ముఖ్యమంత్రి కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీదేనని అన్నారు. ఈ నెల 28వ తేదీన బొగ్గు గనులపై నల్ల బ్యాడ్జీలు ధరించి హెచ్ఓడిలకు వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. 29వ తేదీన సంస్థ లోని అన్ని ఏరియాల్లో జీఎంలకు వినతిపత్రాలు అందచేయడం, సెప్టెంబర్-02 వ తేదీన కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు "ధర్నా"



నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వాస్తవ లాభాలపై 35 శాతం వాటాను ప్రకటించాలని, కార్మికులకు ఆదాయపు పన్ను ను రద్దు చేయాలని, అలవెన్స్ లపై ఆదాయ పన్ను ను యాజమాన్యమే చెల్లించాలని, అనారోగ్య సమస్యలతో మెడికల్ బోర్డు కి వెళ్లే కార్మికులం దరిని అన్ ఫిట్ చేయాలని, 24 నెలల సర్వీస్ కాల పరిమితిని 36 నెలలకు పెంచాలని, జూలై నెలలో ఫిట్ ఫర్ సేమ్ జాబ్ పంపిన 50 మంది ఉద్యోగులను తిరిగి మెడికల్ బోర్డు కు పిలిచి వారందరిని అన్ ఫిట్(ఇన్వాలిడేషన్) చేయాలని, వేలం పాట తో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గు గనులు కేటాయించాలని, సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 43 వేల కోట్ల రూపాయల బకాయిలు వెంటనే చెల్లించాలని, కొత్త ట్రాన్స్ఫర్ పాలసీ ని రద్దు చేయాలి ట్రాన్స్ఫర్ పాలసీ పారదర్శకంగా ఉండేలా చూడాలని, మెడికల్,ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డిపెండెంట్ లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని, 35 సంవత్సరాల నుండి 40 ఏళ్లకు వయసు పరిమితిని పెంచిన యాజమాన్యం వారిలో 10వ తరగతిసర్టిఫికేట్ లేని వారిని విజిలెన్స్ కు పంపడాన్ని నిలిపివేసి వారికి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దేవ శ్రీనివాస్, భోగం పూర్ణాకర్, గొర్రె క్రాంతి యాదవ్, మాదారపు కేశవరావు, బోయినపల్లి శ్రీకాంత్ రావు, దాసరి మల్లేష్, సైన్ల సత్యనారాయణ, చిప్ప సురేష్, సుదాటి సురేందర్ రావు, సుంచు చిరంజీవి, రాజేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలనే పూజించండి

**- జీఎంలు నరేంద్ర, కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**
మట్టి వినాయక విగ్రహాలను పూజిస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం జీఎం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే, పరిసర గ్రామాల ప్రజల కోసం కూడా ఎన్నో సామాజిక, పర్యావరణ హిత కార్యక్రమాలు చేపడుతుందన్నారు. దీనిలో భాగంగానే గత కొద్ది సంవత్సరాలుగా ఉద్యోగులకు, పరిసర గ్రామాల ప్రజలకు వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నారు. సింగరేణి సంస్థ, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, రామగుండం ప్రాంతీయ కార్యాలయం వారి సహకారంతో మట్టి విగ్రహాలు పంపిణీ



చేయడం జరుగుతుం దన్నారు. అందరూ కూడా మట్టితో తయారైన వినాయక విగ్రహాలనే పూజిస్తూ భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రులను ఘనంగా జరుపుకోవాలన్నారు. అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా బుధవారం ఉదయం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ఆవరణలో సెంటినరీ కాలనీ వాసులకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి , అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకటరమణ, ఏరియా ఇంజనీర్లు వై.వి.శేఖర్ బాబు, కె.యాదయ్య, ఎస్వోటు జీఎంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్దన్, పర్యావరణ అధికారి కిషన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం తో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయకుల పంపిణీ

**సూర్య యైటింక్లైన్ కాలనీ**
8వ కాలనీ భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా వద్ద భక్తులకు 250 మట్టి వినాయకుల ప్రతిమలు పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలు నీటి కాలుష్యానికి



దారితీస్తాయని, అందువల్ల మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, అలాగే హిందూ సంస్కృతిని కాపాడుకోవాలని పలువురు భక్తులు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మూకిరి రాజు, ఆకుల శశి కుమార్, కందుల నరహరి, ఆకుల కుమార్ గౌడ్, మారెపెల్లి శ్రీనివాస్, మహిళా నాయకురాలు మీనుగు మనోహర, ఐలవేని అనిల్ కుమార్, గంధం శంకర్, నాగేందర్, శ్రీరాముల వెంకటేశ్వర్లు, అంకం కుమార్, ముత్యాల బాలయ్య, ముదాం సత్తయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సూర్య మల్లాపూర్**
సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు తీసుకోవాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర



వైద్యాధికారి వాహిని అన్నారు. మండలంలోని మొగిలిపేట్ గ్రామంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించి సుమారు 59 వ్యక్తులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి సంబంధిత మెడిసిన్ అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నీరు నిల్వ ఉండకుండా చూసుకొవాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. డ్రైడే, ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలనే వైద్య సిబ్బంది ని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ రామ్ మోహన్, సూపర్వైజర్ శకుంతల, సిబ్బంది వున్నారు.

## నర్సింగాపూర్ లో ఆరోగ్య శిబిరం

**సూర్య, వీణవంక**
వర్షాకాలం వ్యాధులను దృష్టిలో ఉంచుకొని వీణ వంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో ప్రివెంటివ్ హెల్త్ చెకప్,




ఆరోగ్య శిబిరం నిర్వహిం చబడింది. ఈ సందర్భంగా ఇంటింటికి జ్వర సర్వే చేపట్టడంతో పాటు ప్రజలకు ఋతుపరమైన వ్యాధులను నివారించు కునే చర్యలపై అవగాహన కల్పించబడింది. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం నర్సింగాపూర్ పిహెచ్సి వీణవంక ఆధ్వర్యంలో సుమారు వంద మంది పైగా పేషెంట్లకు పరీక్షలు నిర్వహించారు. షుగర్ టెస్ట్, బిపి చెక్ చేసి తగి న మందులను అందజే శారు. అనంతరం డాక్టర్ రజనీకాంత్ మాట్లా డు తూ గ్రామాల్లో పరిశుభ్రత పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు. ప్రతి ఒక్కరు తాగు నీరు వేడి చేసుకుని తాగా లని, పరిసరాలను శుభ్రతంగా ఉంచుకోవాలని, ఆరోగ్యమే మహా భాగ్యము అని, అందుచేత ప్రతి ఒక్కరూ వర్షాకాలంలో వచ్చే ఆరోగ్యాలపై దృష్టి సారి ంచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎంఓ డాక్టర్ రజనీ కాంత్, ఏఎన్ఎమ్ పవిత్ర, ఆశా కార్యకర్తలు సుమలత, కొలమ పాల్గొన్నారు.

## జిల్లా ధనుంజయ్ నీ సన్మానించిన వయోవృద్ధుల సంఘ సభ్యులు

**సూర్య కోరుట్ల టౌన్**
కోరుట్ల పట్టణంలోని శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయ చైర్మన్ జిల్లా ధనుంజయ్ ని అలాగే డైరెక్టర్లను పద్మశాలి వయోవృద్ధుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు ఎక్కల్ దేవి గంగాధర్,ప్రధాన కార్యదర్శి గాజంగి లక్ష్మీపతి,ఉపాధ్యక్షులు సిరిపురం గంగాధర్,అందె వెంకటరాజం, కోశాధికారి అల్లె లక్ష్మీనారాయణ,పద్మశాలి కుల్నోన్నతి సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షులు రాడం అశోక్, మాజీ సహాయ కార్యదర్శి కటకం నారాయణ, గజం ఆనంద్, గూడూరి చంద్రకాంత్,పద్మశాలి జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, స్థానిక మాజీ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం,కోరుట్ల పద్మశాలి కుల్నోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్,ప్రధాన కార్యదర్శి బండ రవికుమార్ కార్యవర్గ సభ్యులు యువత సభ్యులు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు ముల్క ప్రసాద్, మానస ఐ కేర్ డాక్టర్ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# గణేశ్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

**సూర్య, వీణవంక**



వినాయక చవితి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో వేడుకలను జరుపుకొని ఆదర్శంగా ఉండాలని జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీ నారాయణ కోరారు. మంగళవారం శ్రీ లక్ష్మీ గణపతి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీ నారాయణ, ఎంపిడివో శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ మాట్లాడుతూ గణేష్ మండప నిర్వాహకులు ఆన్ లైన్ లో అనుమతులు తప్పకుండా తీసుకోవాలని, గణేష్ మండపాలకు జియో ట్యాగింగ్ చేయడం జరుగుతుందన్నారు. కురుస్తున్న వర్షాలకు మండపాల వద్ద తగిన జాగ్రత్తలను పాటించాలని సూచించారు. గణేష్ ఉత్సవాలలో భాగంగా అనుమానస్పదంగా ఎవరైనా ఉంటే వెంటనే 100కు డయల్ చేయాలన్నారు. గణేష్ నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి అధికారులు అందుబాటులో ఉంటూ అన్ని ఏర్పాట్లు చేయనున్నారని వివరించారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూసుకోవాల్సిన బాధ్యత మండప నిర్వాహకుల పైన ఉంటుందన్నారు. అదే విధంగా గణేష్ మండపాల వద్ద శుభ్రతను పాటించాలని కోరారు. మండపాల వద్ద ఫైర్ సిలిండర్లతో పాటు నీటిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆవుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాల ప్రజల గురించి మాట్లాడే అర్హత సుంకె రవిశంకర్‌కు లేదు

- కరీంనగర్ జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి
- కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమాళ్ళ మనోహర్



**సూర్య, గంగాధర**

నారాయణపూర్ రిజర్వాయర్ గ్రామాల ప్రజల గురించి మాట్లాడే అర్హత సుంకె రవిశంకర్‌కు లేదని కరీంనగర్ జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమాళ్ళ మనోహర్ అన్నారు. గంగాధరలోని ప్రజా కార్యాలయంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ చొప్పదండి ఎమ్మెల్యేగా 5 ఏండ్లు అధికారంలో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి రవిశంకర్ చేసింది ఏమీ లేదన్నారు.భగీరథ ప్రయత్నం చేసి చొప్పదండి, రామడుగు,గంగాధర మండలాలకు సాగు నీటిని విడుదల చేయించిన ఘనత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాత్రమే అన్నారు.బాల్ బ్యాట్ కొనిస్తాం దమ్ముంటే ఇప్పుడు వరద కాలువలో క్రికెట్ ఆడి చూపించు, లేదంటే కార్యకర్తలతో కలిసి పడవ పందాలు పెట్టుకో, మేడిపల్లి సత్యంకు, రవిశంకర్‌కు అసలు పోలికే లేదన్నారు. మేడిపల్లి సత్యం ఏఐసీసీ స్థాయి వరకు వెళ్లిపోయారన్నారు. రవిశంకర్ స్థాయి ఇక బూరుగుపల్లి వరకే. దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీగా, జెడ్పిటిసిగా పోటీ చేసి గెలిచి చూపించు అని సవాల్ విసిరారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు అయిందన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై అబద్ధపు ఆరోపణలు కాంగ్రెస్ పార్టీ తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో బోయినపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వన్నెల రమణ రెడ్డి ,బోయినపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బొయిని ఎల్లేష్, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి,సత్తు కనుకయ్య,సాగి అజయ్ రావు, వేముల అంజి,మ్యాక వినోద్, ముద్దం నగేష్,దూలం విరేశం, పెంచాల చందు,దోమకొండ మధు, నాగుల వంశి,కూమార్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండప నిర్వాహకులు నిబంధనలను పాటించాలి

- గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్

**సూర్య, మంథని**



మంథనిపట్టణంలోని రుషికా ఫంక్షన్ హాల్ లో మంథని సి.ఐ రాజు గౌడ్ ఆధ్వర్యంలో గణేశ్ మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏ సి పి, ఎం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఏసీపీ మాట్లాడుతూ, మండపం నిర్వాకులు పోలీసుల సూచనలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని అన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా ఆన్లైన్లో అనుమతి పొందాలన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్, విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని కోరారు. డి జెలకు అనుమతి లేదనీ, రాత్రి 10 గంటల తర్వాత మైక్ వాడొద్దన్నారు.మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాకించాలన్నారు.గణేష్ మండపాల వద్ద చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదనీ, అపరిచిత వ్యక్తుల కదలికలు పోలీసులకు తెలియజేయాలని,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు చేసి కేసుల్లో ఇరుక్కోవద్దని ఏసీపీ రమేష్ హెచ్చరించారు. గణపతి మండప నిర్వాహకులు ఈ నిబంధనలు తప్పనిసరిగా పాటించి, పోలీసు వారికి సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీవో సురేష్, ఎమ్మార్వో కుమారస్వామి, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ఎస్ఐలు రమేష్, నరేష్, మండప నిర్వహకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సోదరులకు వినాయక చవితి శుభాకాంక్షలు

- బిజెపి జిల్లా నాయకులు కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ అను మల్ల చంద్రమౌళి

**సూర్య, కొత్తపల్లి**



హిందూ సోదరులకు వినాయక చవితి శుభాకాంక్షలు కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ బీజేపీ జిల్లా నాయకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వినాయక చవితి ప్రతి ఇంట మంచి జరగాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అను మల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద దీపాలు, కరెంటు వైర్ల తో జాగ్రత్తగా ఉండాలి

- చొప్పదండి ఎస్ ఐ నరేష్ రెడ్డి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల కేంద్రంలో,మంగళవారం గణేష్ ఉత్సవ నవరాత్రుల్లో భాగంగా ఎటువంటి ప్రమాదాలు,అవాంచనీయ సంఘటనలు, తప్పిదాలు, శాంతిభద్రతల కు భంగం కలగకుండా చొప్పదండి మండల పోలీసు శాఖ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. రెవెన్యూ,ఆరోగ్య శాఖ, మునిసిపల్, అగ్నిమాపక శాఖ,పంచాయతీ రాజ్ శాఖ,విద్యుత్ శాఖ అధికారులు,గణపతి ఉత్సవ నిర్వాహకులు సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్‌రెడ్డి గణపతి ఉత్సవ నిర్వాహకులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. గణపతి విగ్రహాలను తరలించేటప్పుడు విద్యుత్ తీగలను గమనిస్తు వెల్లలని లేకుంటే ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు దీపాల ద్వారా లేదా షార్ట్ సర్క్యూట్ ద్వారా జరగకుండా చూసుకోవాలన్నారు.ఒకవేళ జరిగితే మంటలను అదుపు చెయ్యటానికి అందుబాటులో కావాల్సిన పరికరాలు ఉంచుకోవాలన్నారు. సోషల్ మీడియా లో వచ్చే పుకార్లను నమ్మొద్దన్నారు. గణపతి ఉత్సవ నిర్వాహకులకు మండపాల వద్ద రాత్రి సమయాల్లో పడుకోవాలన్నారు. తద్వారా మండపాల వద్ద రక్షణ ఉంటుందనీ,నవరాత్రుల ఉత్సవాలను సోదరభావంతో ఇతరులకు ఇబ్బంధి కలగకుండా జరుపుకోవలని సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఎంపిడివో వేణుగోపాల్, ఫైర్ ఆఫీసర్ పవన్, విద్యుత్ ఏఈ చంద్రయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ...

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బెస్త రాజశేఖర్ తల్లి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించడం బాధిత కుటుంబాన్ని శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ బోయిని రవి, మాజీ మండల అధ్యక్షుడు శ్రీరాం నాయక్, రఫీ, సంతోష్, తిరుపతి, రమేష్, పద్మయ్య పాల్గొన్నారు.

## మంటపాలకు చేరుకున్న "వినాయక విగ్రహాలు"

- జోరుగా కొనుగోలు చేస్తున్న "యూత్, కులసంఘాలు"

**సూర్య, రామడుగు**



వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వినాయక విగ్రహాల విక్రయాలు జోరందుకున్నాయి.. ఈనెల 27న వినాయక చవితి పండుగ సందర్భంగా గత వారం రోజుల నుండి చొప్పదండి నియోజకవర్గం లోని రామడుగు గంగాధర బోయినపల్లి కొడిమ్యాల మల్యాల చొప్పదండి మండలాలలోని అన్ని గ్రామాలలో వీధి వీధిన కుల సంఘాలు యువజన సంఘాల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలు నెలకొల్పేందుకు ఇప్పటికే ఆయా కమిటీలు ఏర్పాట్లు పూర్తి చేశారు. గత వారం రోజుల నుండి కరీంనగర్ జిల్లా కేంద్రంతో పాటు కొత్తపల్లిలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న వినాయక విగ్రహాల విక్రయాల తయారీ కేంద్రాల నుండి మంగళవారం విగ్రహాల కొనుగోలు జోరందుకున్నాయి. డప్పు చప్పులతో సైరన్ మోతలతో యూత్ నాయకులు విగ్రహాలను ఆయా గ్రామాలకు తీసుకువెళ్లారు. బుధవారం వినాయక చవితిని పురస్కరించుకుని మంట పాలలో ఘనమైన పూజలతో ప్రతిష్టించనున్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య, గంభీరావుపేట**



చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన రాయలింగు సతీష్ (35) ఎనిమిది నెలల క్రితం వరి కోత మిషన్ లోను తీసుకుని కొనుగోలు చేశాడు. అలాగే మూడు నెలల క్రితం పొలం దగ్గర బోరు వేసి అప్పుల పాలయ్యాడు. అప్పులు కట్టలేక ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది ఈనెల 21న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డిపేటలోని ఓ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడి భార్య మానస ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను పూజించాలి

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం కాట్నపల్లిలో మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ గన్ను రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా మట్టి గణపతులను పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను పూజించడం మంచి పరిణామమని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మట్టి విగ్రహాలను ఉపయోగించేలా అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని మర్యాదపూర్వక కలిసిన నాయకులు..

**సూర్య, బోయినపల్లి**



మండలం కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కి నూతనంగా విచ్చేసిన ఎస్సై రమాకాంత్ ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిలోజిపల్లి గ్రామ మాజీ వార్డు సభ్యులు సింగిరెడ్డి బాలమల్లు, బోయినపల్లి మీసేవ నిర్వాహకుడు ఆదిత్య తదితరులు ఉన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

**సూర్య, గంభీరావుపేట**



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రెవెన్యూ పోలీస్ పంచాయతీరాజ్ ఇతర శాఖలతో మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు.ఏలాంటి సంఘటనలు జరగకుండా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీ ఓ రాజశ్వర్, ఎస్సై అనిల్ కుమార్, ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల నుంచే జర్నలిస్టుల పోరు యాత్ర

**- సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యం తగదు - టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**- ఐ జె యు నుండి ఫెడరేషన్‌లోకి భారీగా చేరికలు**

**సూర్య జగిత్యాల**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘ కాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా, జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జన చైతన్య యాత్ర చేస్తామని, ఈ యాత్ర జగిత్యాల నుంచే ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని రూబీ ఫంక్షన్ హాలులో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సర్వసభ్య సమావేశం, జర్నలిస్టుల జాయినింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ... రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఆ సంఘాల పట్ల జర్నలిస్టులు పూర్తి విశ్వాసం కోల్పోతున్నారని అన్నారు. గత ప్రభుత్వం గానీ,ఈ ప్రభుత్వం గానీ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కోర్టు కేసుల సాకుతో అన్యాయం చేశాయని అన్నారు. చాలా ఏళ్ళుగా చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంప్యానల్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. జగిత్యాల జిల్లాలో టీయూడబ్ల్యూజే- ఐజేయు సంఘాల నుంచి చాలా మంది జర్నలిస్టులు ఫెడరేషన్ లో చేరడం ద్వారా సంఘం మరింత బలపడిందని అన్నారు. ఫెడరేషన్ లో చేరిన ఐజేయూ నేషనల్ కౌన్సిల్ మెంబర్ మహ్మద్ ఇమ్రాన్, నాయకులు కోటగిరి దశరథం, గుండెటి రాజు తదితరులను ఆయన యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) కార్యదర్శిపులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడితాడు బాపురావు తదితరులు మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ,జర్నలిస్టులకు అండగా ఉంటుందని అన్నారు. విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు ద్యావర సంజీవ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు జైపాల్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎన్నం కిషన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మేనేని రవీందర్ రావు, ఉపాధ్యక్షులు ఉత్తం మహేష్, రాగం రమేష్, కాసం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆర్. శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి ఆముదం లింగారెడ్డి, సహాయ కార్యదర్శి కాంతారావు, కోశాధికారి మేనేని శ్రీనివాస రావు, కార్యవర్గ సభ్యులు నగేష్, కొప్పుల శ్రీధర్, ముల్కల రాజేశం, భూమి వేణు మాధవ్, సీహెచ్ రోజా, దూడ జీవన్, బి.లావణ్య, ఎండి ఆజం, దూడం శ్రీశైలం, ప్రవీణ్, మోహన్ రావు, వంగల రమేష్, గుగ్గిల సత్యనారాయణ, బాస మహేష్, శ్రావణ్,శ్రీనివాస్, భోగ సాగర్, మాణిక్యం గంగాధర్, దాదాపు వందమంది జర్నలిస్టులు పాల్గొన్నారు.






**- జిల్లా అధ్యక్షుడిగా ఇమ్రాన్**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా మహ్మద్ ఇమ్రాన్(ఆంధ్రప్రభ జిల్లా బ్యూరో) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు అధ్యక్షుడిగా ఉన్న ద్యావర సంజీవ రాజు అధ్యక్ష పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఇమ్రాన్ ను జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అదేవిధంగా ద్యావర సంజీవరాజు(సూర్య జిల్లా స్టాఫ్ రిపోర్టర్) ను రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకున్నారు. వీరితో పాటు జిల్లా ఉపాధ్యక్షుడుగా కోటగిరి దశరథం (మన తెలంగాణ మెట్పల్లి ఆర్సి ఇన్చార్జ్), సాంస్కృతిక కార్యదర్శిగా గుండేటి రాజు(సీనియర్ జర్నలిస్టు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన ఇమ్రాన్ కు మాజీ అధ్యక్షుడు సంజీవరాజు, జిల్లా కార్యదర్శి ఎం.రవీందర్ రావు, జిల్లా ఆఫీస్ బేరర్లు కార్యవర్గ సభ్యులు, ఇతర జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.



## మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

**సూర్య ఇందూర్**

ధన్ పాల్ లక్ష్మీ బాయ్ & విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆకృతి షాపింగ్ మాల్ ఎదుట మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ధన్ పాల్ లక్ష్మీ బాయ్ & విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత పదిహేను ఏళ్ల నుండి మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు.కాలుష్య నివారణకు భావి తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని బహుమతి అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు,ఇందూర్ నగరంలో మండపం నిర్వాహకులు కూడా పీఓపీ విగ్రహాలు కాకుండా వీలైనంత వరకు మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు.కాలుష్య నివారణకు తన వంతు సహకారంగా ఈ సంవత్సరం వెయ్యి మట్టి గణపతులను మండపాలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్బంగా ఇందూరు నగర ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో ధన్ పాల్ లక్ష్మి బాయి విట్టల్ గుప్త ట్రస్ట్ సభ్యులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

**సూర్య మంథని రూరల్**

మంథని మండలంలోని బట్టుపల్లి గ్రామానికి చెందిన రైతు గడ్డి లింగయ్య కు సంబంధించిన ఎద్దు విద్యుత్ షాక్ తో మృతి చెందింది. రైతు కథనం ప్రకారం, రోజు మాదిరిగానే ఎద్దు మేతకు వెళ్ళగా గ్రామ శివారులో ఉన్న ట్రాన్సఫరం కు షార్ట్ సర్క్యూట్ కావడంతో ఎద్దు అక్కడి కక్కడే మృతి చెందింది. ప్రభుత్వ పరంగా సాయం అందించాలని బాధితుడు, గ్రామస్తులు కొరుతున్నారు.ఎద్దు విలువ రూ.80వేలు ఉంటుందని వారు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతుల పంపిణీ

**సూర్య రాయికల్**

రాయికల్ మండలంలోని ఇటిక్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులను పంపిణీ చేశారు.పాఠశాలలో ఏకో క్లబ్ కార్యక్రమంలో భాగంగా గత మూడు రోజులు నుండి విద్యార్థులు తయారు చేసిన మట్టి గణపతులను గ్రామంలో పంపిణీ చేస్తు ప్రజలకు అవగాహన కల్పించారు.ప్లాస్టిక్ పదార్థాలను నిరోధించాలని,మట్టి గణపతులను పూజించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కొల్లూరి సంతోష్,ఉపాధ్యాయులు నర్సయ్య,నరేష్,శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయ డైరెక్టర్ కు సన్మానం

**సూర్య- సుల్తానాబాద్**

ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి డైరెక్టర్ గా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సామల హరికృష్ణ సతీమణి సామల యమున నియమితులై పదవీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మంగళవారం సామల యమున -హరికృష్ణ దంపతులను సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, కార్యదర్శి అమిరిశెట్టి తిరుపతిలు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## పుష్కర ఘాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ బీఎస్ లత

**సూర్య ధర్మపురి**

జులై 2027 లో జరగబోయే గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ధర్మపురిలో ప్రస్తుతం ఉన్న పుష్కర ఘాట్లను అదనపు కలెక్టర్ బీఎస్ లత పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వీరి వెంట దేవస్తాన ఈఓ సంకటాల శ్రీనివాస్, రెవెన్యూ శాఖ అధికారులు మున్సిపల్ కమిషనర్, పంచాయత్ రాజ్ శాఖ, ఇతర అధికారులున్నారు.

## మద్దతుదారుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మండపంలో,సారంగాపూర్ మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ లో బీర్ పూర్, సారంగా పూర్ మండల మద్దతుదారుల ముఖ్య సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం పాల్గొన్నారు ఈ సందర్భంగా కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికల పై దిశా నిర్దేశంచేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పని చేసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు.స్తానిక సంస్థలలో పార్టీనీ గెలిపించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. అధికార పార్టీకి మద్దతుగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యం.రోల్లవాగు పూర్తి కోసం తన వంతుగా కృషి చేస్తున్నానని, రాష్ట్రంలోనే ఉన్నత అధికారిణి ని కోరగానే పరిశీలిం చారు.కేంద్ర మంత్రులను సైతం కలవడం జరిగింది. తుంగురు గ్రామంలో కస్తూర్బా పాఠశాల ఏర్పాటు చేసుకున్నాం.

## ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం.

**సూర్య ఓదెల**

ఓదెల మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలల, ప్రాథమికోన్నత పాఠశాలల, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం మండల విద్యాధికారి శ్రీ వై రమేష్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఉపాధ్యాయుల , విద్యార్థుల హాజరు ఎఫ్ ఎల్ ఎన్ పాఠశాల స్థాయి గోల్ సెట్టింగ్స్ పాఠ్య బోధన, తరగతి పరిశీలన విద్యార్థులకు రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించడం పాఠ్యపుస్తకాలను వర్క్ బుక్స్ ,నోట్ బుక్స్, యూనిఫార్మ్ అందించడం ఆన్ గోయింగ్ ఆక్టివిటీస్ తదితర అంశాల గురించి చర్చించారు. ఉల్లాస్ ట్రైనింగ్ కార్యక్రమం, మండలంలో నీ 22 గ్రామాల లో 1360 మంది నిరక్షరాస్యులు ఉన్నారని,వీరిని ఉల్లాస్ ట్రైనింగ్ లో భాగంగా అక్షరాస్యులుగా మార్చడానికి వివో ఏ లకు ఉపాధ్యాయులకు అక్షరాస్యత ను గురించి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఒక గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని శిక్షణ ఇవ్వబడుతుంది.దాని కోసం మండల స్థాయిలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ రమేష్ తెలిపారు.కార్యక్రమంలో ఆర్పీలు శ్రీనివాస్,కిరణ్, మండల ఏ.పీ.ఎం. శ్రీ సంపత్ గారు ,మహిళా సంఘాల సభ్యులు, ఎం ఆర్ పి సిబ్బంది, సి ఆర్పీలు పాల్గొన్నారు.